THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd 1926 102066

సంపాదకులు: ఎస్. నరోత్తమ్ రావు, ఎం. ఏ.

సంవత్సరానికి రు. 27-00
అర్ధ సంవత్సరానికి 14-00
మూడు నెలలకు 7-00
విదేశాలకు 7 పైసలు
ఆకస్మికపు నంబరు 1 పైసా
మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి: 19 సంచిక: 86 ** హైదరాబాదు, మంగళవారం 5-4-1966 ** 4 పేజీలు 7 పైసలు

విశాఖలో విద్యార్థుల జానపదకళావిహారం

హైదరాబాద్, ఏప్రిల్ 4:- విశాఖపట్నంలో నిన్న ఒకవైపు మావులోని మోటారు మెకానిక్కులకు, రెండవ విద్యార్థులకు మధ్య ఘర్షణ పెచ్చరేగి విద్యార్థులు మెకానిక్కుల్లో ముగ్గుర్ని పట్టుకొని వారికి కలలు గొరిగి మసిపులోట్లు పెట్టి వట్టుగా ప్రధాన వీధుల్లో ఊరేగించిన సంఘటన వేకక్కడికి తెలియవచ్చింది. పోలీసులు నిస్సహాయంగా ఉండిపోయారు. సభ్యంగా వెళ్లాలు ప్రదర్శించగా విద్యార్థులు పోలీస్ స్టేషన్ మీదికిపోయి కాపలా పోలీసును లొంగదీసుకొంటుండగా పోలీసుబృందం వచ్చి పనియాపినదే పరిస్థితి అదుపులోకి తెచ్చింది. ఈ విద్యార్థులు నక్సలైట్లు అని, పర్యటకులు కొన్ని తెడగొట్టారు.

మునదేశంలోని ఫ్రెంచి రాయబారి జీన్ డారిడం ఈనెల 2 వతేదీన నగరానికి వచ్చినప్పుడు నిజామాబాద్ యంలో సమాచారశాఖ డైరెక్టర్ శ్రీ టి. రామచంద్రరావు, జనరల్ అడ్మినిస్ట్రేషన్ శాఖ డిప్యూటీ సెక్రటరీ హాషింఅలీలు స్వాగతం ఇచ్చారు.

"గోలకొండ పత్రిక" ఫోర్మాన్ శ్రీ సుబ్బారావు మృతి

హైదరాబాదు, ఏప్రిల్ 4

మా పత్రికలో స్థాపకుడుగా నుండి మొన్నటి వరకు పని చేసిన శ్రీ కె. సుబ్బారావు (ఫోర్మాన్) నిన్న ఒకరోజు అకస్మాత్తుగా మరణించారని తెలియ చేయుటకు విచారిస్తున్నాము.

వారు పత్రికకు సంవత్సరాలు ఈ పత్రికలో పనిచేసి, వృద్ధాప్యంలో కూడా తమ విధులను శ్రద్ధగా నిర్వహించిన శ్రీ సుబ్బారావుకు నమిపోయేనాటికి 75 సంవత్సరాలు. ఆయన తన భార్య, కొడుకు, కూతురు, మనుమళ్ళను వదలి వెళ్ళిపోయారు.

వారి మృతికి సంతాపసూచకంగా నిన్న మా పత్రిక ప్రచురణ మూసివేయబడింది.

వారి కుటుంబానికి "గోలకొండ పత్రిక" సిబ్బంది తమ హార్దిక పూర్వక సంతాపాన్ని తెలియ చేస్తున్నది.

రాగిగనుల అన్వేషణకు ప్రాధాన్యత

పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

గనులు, లోహాలశాఖ మంత్రి శ్రీ యస్. కె. దే తమ మంత్రిత్వ శాఖకు సంబంధించిన పార్లమెంటు ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశములో ప్రసంగిస్తూ, రాగి గనుల అన్వేషణకు అధిక ప్రాముఖ్యత నివ్వాలని నిర్ణయించామన్నారు.

స్థానిక వారు సమకూర్చిన అవసరాలతో నిర్వహించుకున్న ఖేత్రీ ప్రాజెక్టుకు తోడుగా మీరాపురు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మరి రెండు ప్రాజెక్టులను కూడా యేర్పాటు చేస్తున్నారు. మీరాపురులోని రాఖా ప్రాజెక్టులకు రష్యా సహాయాన్ని, ఆంధ్ర ప్రదేశ్‌లోని అగ్నిగుండ్ల రాగిగనుల నిర్వహణకు అమెరికా సహాయాన్ని పొందటం జరుగుతున్నది.

దిగుమతులు తగ్గించి ఎగుమతులు అధికం చేయటానికి తీసుకోబడుతున్న చర్యలగురించి చెపుతూ శ్రీ ఎస్. కె. డే, హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషను, మైనింగు అండ్ ఎర్త్‌మూవింగ్ మెషినరీ కార్పొరేషను యేర్పాటు కావటముతో గనుల పరిశ్రమలో దేశంలో దిగుమతి చేసుకున్న యంత్రాలు, పరికరాలపై ఆధారపడటం తగ్గిందని అన్నారు. ప్రస్తుతం మట్టిని మోసుకువెళ్లే భారీ యంత్రాలను, ఇది వరకే దిగుమతి చేసుకున్న యంత్రాలకు విడిభాగాలను మాత్రమే ముఖ్యంగా దిగుమతి చేసుకోడము జరుగుతున్నది. ప్రభుత్వ రంగములో యేర్పాటు చేయబడిన సంస్థలలో ఉద్యోగులను తగ్గించకుండా పుండటానికి తీసుకున్న చర్యలను గురించి కూడా ఈసందర్భంలో మంత్రి తెలియజేశారు.

యు.జి.సి. కొత్త స్కేళ్లకు ఆమోదం

ఏప్రిల్ 1 నుండి అమలు: ఏటా కోటిరూపాయల అదనపు వ్యయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4.

యూనివర్సిటీ టీచర్లు, కాలేజి టీచర్ల వేతనాలు పెంచాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కలిగించిన సిఫారుసుల్ని కేంద్ర ఆమోదించిందనీ ఈ వేతనాలను అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ప్రత్యేక సహాయము అందజేస్తుందనీ నేడు పార్లమెంటులో కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం.సి. చాగ్లా వెల్లడించారు.

ఈ వేతనాలు ఏప్రిల్ 1 నుండి అమలులోకి వచ్చినట్లు లెక్క కట్టబడుతుంది.

పార్లమెంటు ఉభయ సభలలోను శ్రీ చాగ్లా ప్రకటనపట్ల సభ్యులు హర్షం వెల్లడించారు. సూచన వేతనాలను రాష్ట్రాలు అమలు జరిపేటట్లు కేంద్రము శక్తివంతమైనదిగా కూడా సభ్యులు కోరారు.

అన్ని రాష్ట్రాలూ ఈ వేతనాల స్కేళ్లను ఆమోదిస్తాయని శ్రీ చాగ్లా ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ స్కేళ్లు అమలుపరచినందువల్ల రాష్ట్రాలన్నింటికీ కలిపి అదనంగా సుమారు కోటి రూపాయల చొప్పున మాత్రమే వ్యయమౌతుందని ఆయన అన్నారు. కొత్త స్కేళ్లు అమలుపరచడానికి పట్నాను కేంద్రప్రభుత్వం అప్పుడే ఆమోదించినట్లు శ్రీ చాగ్లా అన్నారు.

కొత్త స్కేళ్ళ ప్రకారం యూనివర్సిటీ ప్రొఫెసర్ల స్కేలు రు 1100-50-1300-60-1600, యూనివర్సిటీ రీడర్లకు రు 700-50-1250, యూనివర్సిటీ లెక్చరర్లకు రు 400-40-800-50-950 ఉంటాయి.

పోస్టుగ్రాడ్యుయేట్ కాలేజీటీచర్ల కొత్త వేతనపు స్కేళ్ళు: ప్రిన్సిపాల్స్‌కు రు 800-50-1350-100-50-1600; సీనియర్ లెక్చరర్లు, రీడర్లకు రు 700-40-1100, సీనియర్ స్కేలు లెక్చరర్లు రు. 500-30-640-40-800, జూనియర్ స్కేలు లెక్చరర్లు రు. 800-25-600; డిమాన్‌స్ట్రేటర్లు, ట్యూటర్లు రు. 250-15-400.

అండర్ గ్రాడ్యుయేట్ కాలేజీల లెక్చరర్లకు కొత్త స్కేళ్లు: ప్రిన్సిపాల్స్ రు. 700-40-1100, సీనియర్ స్కేలు లెక్చరర్లు రు 400-30-640-40-800 జూనియర్ లెక్చరర్లు రు 300-25-600 డిమాన్‌స్ట్రేటర్లు, ట్యూటర్లు రు. 250-15-400.

ఈ కొత్త పే స్కేళ్ళవల్ల దేశములోని 1883 అనుబంధ కాలేజీలలో 50 వేల టీచర్లకు యూనివర్సిటీ కాలేజీలలో 12300 మంది టీచర్లకు లాభిస్తుంది. ఇంటర్మీడియెట్, ఏ యు ని తరగతుల్ని నిర్వహిస్తున్న వ్యక్తిగత కాలేజీలకు ఈ పథకం వర్తించదు.

భారతాహార సంస్థలో చౌకధరల దుకాణాలకు కేంద్రాహార శాఖనిబంధనల నిరాకరణ

హైదరాబాదు, ఏప్రిల్ 4

భారతాహార సంస్థకు చెందిన కేంద్ర ఆహారశాఖ సిబ్బంది సంస్థ సభ్యులు నేడు ముక్కుపై నిరసనదినం జరిపారు.

సంస్థ కేంద్రకార్యవర్గసభ్యుడు శ్రీ కె. వి. యస్. శర్మ ప్రసంగిస్తూ ఈ ఉద్యోగులందరకూ కేంద్రం జారీచేసిన నోటీసులన్నీ సిబ్బంది తీసివేసి భారతాహారసంస్థ ఉద్యోగులుగా పరిగణించడముగాని లేదా క్రమబద్ధీకరించడముగాని జరగవలసి వస్తుందన్నారు.

ఈ ఉద్యోగులు భారతాహార సంస్థకూ మార్చాలన్న నిర్ణయం కేంద్రము పరిపాలనలో గందరగోళాన్ని తెచ్చిందని శ్రీ శర్మ తెలిపారు. ఈ మార్పువల్ల పరిశీలనలో ఉద్యోగులందరికీ పాత్రుడు ఉద్యోగులు కేంద్రప్రభుత్వ ఉద్యోగులుగా తయారవుతారని ప్రభుత్వం ఆదేశించవలసివుండే బాధ్యతనుండి నిబంధనలకు లోబడి పనిచేయాల్సి వస్తుందని శ్రీ శర్మ తెలిపారు. ప్రభుత్వము అనుసరిస్తున్న సహాయ వ్యతిరేక సాంకేతిక విధానానికి నిరసనగా నేడీ అర్ధదినపు సమ్మెను పాటించింది.

భారతాహార సంస్థ కమిషనర్ పరిగణనలోకి తీసుకుంటే ఉద్యోగుల కనీస మరియు సాధారణ సమస్యలపై చర్చించేందుకు సిద్ధమని తెలిపారు.

భారతాహార సంస్థకు అనుబంధించి పనిచేయాలని అంగీకరించడానికి నిరాకరించిన కేంద్రాహారశాఖ సిబ్బంది నేడు నిర్ణయించింది.

సభకు అధ్యక్షత వహించిన రాష్ట్ర శాసనసభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఉద్యోగుల డిమాండ్లను బలపరుస్తూ కేంద్రాహార మంత్రికి తమ వంతూ రాస్తారు

ఏప్రిల్ 7న ప్రపంచ ఆరోగ్య దినోత్సవం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం యీనెల 7వ తేదీన జరుగుతుంది. 1948 లో స్థాపించబడిన ప్రపంచ ఆరోగ్య వ్యవస్థ వార్షికోత్సవ సందర్భముగా వివిధ దేశాలలో ఎక్కడా ప్రపంచ ఆరోగ్య దినోత్సవాలు జరుగుతున్నాయి. "వివిధ కార్యక్రమాలు" ప్రధానాంశంగా యీరోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మానవజీవితాలను గురించి, ముఖ్యంగా మానవి ఆరోగ్య రక్షణనుగురించి యీరోజు హెచ్చు శ్రద్ధవహించ జరుగుతుంది.

ఖమ్మం జిల్లాలో కరువు నివారణకు రు. 7 లక్షలు

మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణానికి సొమ్మును వినియోగించవలచినట్లు జిల్లా కలెక్టరు ప్రకటన

ఖమ్మం, ఏప్రిల్ 4

ఖమ్మంజిల్లాలో కరువు నివారణ పనులకు ప్రభుత్వ ఆర్థికసంవత్సరానికి ఏడు లక్షల రూపాయలు మంజూరు చేసింది.

ఈసొమ్ములో పనులు చేపట్టుటయు, మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించటంకంటే పనులు చేస్తామని జిల్లా కలెక్టర్ శ్రీ పి. యస్. కృష్ణన్ చెప్పారు.

ఈమధ్యనే అధికారుల అధికారులతో కరవు సమస్యలపై సమావేశం జరిగింది. ముగింపులో ఇంకా కొన్ని పనులు తక్షణ రిజర్వాయరుకు పంప్ చేయాలని ఈసమావేశంలో నిర్ణయించారు. ఇందుకు రు. 9.26 లక్షల రూపాయలు ఖర్చవుతుంది. ఈ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం నుండి అప్పుగా పొందాలని సమావేశం నిర్ణయించింది.

ముఖ్యమంత్రి పర్యటన

హైదరాబాదు, ఏప్రిల్ 4

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఏప్రిల్ 6వ తేదీన అదిలాబాదుకు వెళ్తారు. అక్కడ జిల్లా పరిషత్తు భవనాలకు ప్రారంభోత్సవం చేసి, ఆర్టు కండు సైన్సు కళాశాల భవనానికి శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. మర్నాడు కైసంలో కైసంవాటర్ వర్క్సుకు శంకుస్థాపన చేసి, బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. తర్వాత కడంలో జిల్లా విద్యా సహాయక కమిటీ సమావేశంలో ఉపన్యసిస్తారు. తర్వాత జిల్లా గీత పారిశ్రామికుల సహకార సంఘం తమ సమావేశానికి ప్రారంభోత్సవం చేసి, మంచిర్యాలలో గంగారెడ్డి మెమోరియల్ ఆసుపత్రి భవనానికి ప్రారంభోత్సవం చేసి, బహిరంగ సభలో ఉపన్యసిస్తారు. అదేరోజు రాత్రి రాజధానికి తిరిగివస్తారు.

సమర్థవంతంగా చొరబాటు దారుల ఏరివేత

అరిగినట్లు లోకసభలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

కాశ్మీరు నిరక్షణ రేఖను ఉల్లంఘించి అక్రమంగా కాశ్మీర్‌లో ప్రవేశించకుండా అడ్డుపడుతున్న ఆర్డరు ఇంకా అమలులోనున్నట్లు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నేడు లోకసభలో చెప్పారు.

కాశ్మీరులో అక్రమంగా చొరబడిన పాకిస్తానీయులను సుమారు 4 రోజుల క్రితం పాకిస్తాన్ ఉపసంహరించినట్లూ, ఇరుపక్షాల మధ్య మాట్లాడి ఇంకా అదుపులో దాగినట్లుచెప్పారు.

చొరబాటుదారులను తిరిగి స్వదేశానికి రమ్మనమని పాకిస్తాన్ పంపిన సందేశం ప్రభుత్వం సంపాదించగలిగిన దస్త్రాలు.

శత్రుతా దళాలు జాగ్రత్తగా వుండటముతోపాటే కొంత మేలుగా ఉట్టి విద్వంసకార్యక్రమాలు జరగకుండు లేదని కూడా మంత్రిచెప్పారు.

చొరబాటు దారులను కాశ్మీరులో ప్రవేశించే హక్కు తమకున్నట్లు కాశ్మీరు ఒప్పందం కలుగజేయకూడా పాకిస్తాన్ ప్రకటించినదని, దీనికి కైసా తర్కించుకుంటున్నదని కొందరు సభ్యులు ఫిర్యాదుచేశారు. కాశ్మీరు ఒప్పందాన్ని తమ వాదనకు అనుకూలముగా పాకిస్తాన్ వివరిస్తున్నమాట వాస్తవమేనని విదేశాంగమంత్రి చెప్పారు. కైసా పైనిరాకి తీర్చుకునిస్తున్న దృష్టాంతరాలేవీ యింతకుముందు కలిగించ లేదన్నారు.

పాకిస్తాన్ వత్తిళ్లు లేదనో ఆశ్చర్యం తరగక ప్రచారాన్ని సాగిస్తున్నాయనీ తమ విమర్శను ద్విపక్ష సమావేశంలో చర్చించవలసి వుంటుందనీ విదేశాంగ మంత్రి అన్నారు.

ఫరీదుల్ హక్ అన్సారి మృతి

రాజ్యసభ పి.ఎస్.పి. సభ్యుడు

లోనావాలా, ఏప్రిల్ 4

రాజ్యసభలోని పి.ఎస్.పి సభ్యుడు ఫరీదుల్ హక్ అన్సారి నేడిక్కడ అనుపతిలో చనిపోయారు

అన్సారి వయస్సు 70 సంవత్సరాలు చనిపోయే సమయానికి ముందుగా నేటి మధ్యాహ్నమునుండి ఆయనకు స్పృహలేదు సాయంత్రం 5-30 కు ఆయన మరణించారు యు.పి రాష్ట్రానికి చెందిన ఫరీదుల్ హక్ అన్సారి పి ఎస్ పి జాతీయ కార్యవర్గంలో సభ్యుడు దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర వహించారు. భారత జాతీయ కాంగ్రెసుకు అధ్యక్షుడుగా ఉండిన యం.ఏ. అన్సారికి ఈయన మేనల్లుడు.

ఈయనకు ఒక కుమారుడున్నాడు.

హిందీలో సంతకం చేయకూడదు

దరఖాస్తుల తిరస్కృతి

లోకసభలో సభ్యుల ఫిర్యాదు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

హిందీలో సంతకాలు చేయకూడదని దరఖాస్తులను తిప్పివేసినట్లు నేడు లోకసభలో ఇద్దరు సభ్యులు చెప్పారు.

శ్రీ ఆర్. యస్. బడే (జనసంఘం) ప్రశ్నలకారంలో పై అంశం తెలుపుతూ రైల్వేరిక్రూట్‌మెంట్ బోర్డు ఇంగ్లీషులో దరఖాస్తులు వచ్చినాయన్న సాకుతో కొందరి దరఖాస్తులను స్వీకరించలేదని అన్నారు.

తమకుకూడా అలాంటి ఫిర్యాదులే అందాయనీ అలా కార్యక్రమం ఎలా చేస్తారనీ చెప్పారు.

ప్రభుత్వం ఈఅంశాన్ని దర్యాప్తు చేయగలదని తరువాత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ సమాధానమిచ్చారు.

శ్రీ కాళీనాథుని నాగేశ్వరరావు పంతులు శతవార్షికోత్సవాలు

త్వరలోనే ఉత్సవ కమిటీ నియమించగలమని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాదు, ఏప్రిల్ 4

స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించిన దేశోద్ధారక శ్రీ కాళీనాథుని నాగేశ్వరరావు పంతులు (ఆంధ్రకేసరి స్థాపకులు) శతజన్మదినోత్సవాలను తగురీతిలో జరపడానికి ఒక ఉత్సవ కమిటీని ప్రభుత్వం త్వరలో నియమించగలదని నిన్న ఇక్కడ ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ప్రకటించారు.

ఆంధ్ర సారస్వత పరిషత్తు హాలులో నిన్న జరిగిన శ్రీ నాగేశ్వరరావు పంతులు 92వ వర్ధంతి సభలో పాల్గొని శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

ముఖ్యమంత్రి ఈ సందర్భములో ప్రసంగిస్తూ శ్రీ నాగేశ్వరరావు పంతులు దేశసేవలో వివిధ సందర్భాలలో తమ విశిష్ట వ్యక్తిత్వ ముద్రను వదలి వెళ్లారని వారి సేవలను ఆంధ్రులు స్మరించవలసిన అవసరత ఎంతయినా ఉందని చెప్పారు.

రెవెన్యూ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ఉపన్యసిస్తూ ఆంధ్ర దేశంలో పంతులుగారి పేరు వినని వారు లేరని, తెలుగువారు, కవులకు, సాహిత్యాభివృద్ధికారు అమూల్యమైనకృషి జరిపారని శ్లాఘించారు.

కాసారమండలి చైర్మన్ శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, శ్రీ జి. లక్ష్మణ, శ్రీ దివాకర్ల వేంకటావధాని కూడా ప్రసంగించారు. శ్రీ వేదుల్లి రామసుబ్బారావు అధ్యక్షులకు అభ్యర్థనను తెలిపారు.

మధ్యప్రదేశ్ శాసన సభలో గందరగోళం

గంటన్నరముందుగా సమావేశం ముగింపు

భోపాల్, ఏప్రిల్ 4

అసెంబ్లీ పరిస్థితిని గురించిన ప్రతిపక్షాలాయిదా తీర్మానాన్ని మధ్యప్రదేశ్ స్పీకర్ శ్రీ కె.ఎల్. దూబే నేడు విచారించడంలో గందరగోళ పరిస్థితిమధ్య మధ్యప్రదేశ్ శాసనసభా సమావేశం గంటన్నర ముందుగానే ముగియాల్సివచ్చింది.

స్పీకర్ సభను విడిచి వెళ్ళకముందు ప్రతిపక్షాలవారు లేచి మైకులు ఎత్తుకొని అగౌరవం వ్యక్తంచేస్తూ మైకులు అప్పచెయ్యడాన్ని ఆరోపించారు.

మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డి. పి. మిశ్రా మాయిదా తీర్మానాన్ని నిరాకరిస్తూ అసెంబ్లీ వ్యవహారాలపై చర్చావు జరపడానికి చట్టబద్ధమైన ఒక సభ్యుల కమిషన్ జస్టిస్ వ్యవస్థాపకాల్ పాండే రేపు జగదల్పూర్ వెళ్తున్నట్లు ప్రకటించారు. జగదల్పూర్‌లో మార్చి 25, 26 తేదీల్లో జరిగిన కాల్పులకు సంబంధించిన సాక్ష్యాధారాలు సేకరించేయడినట్లుకొందరు చేసిన ఆరోపణలు ముఖ్యమంత్రి తోసివేస్తారు

విస్తృత స్పీకర్ మాయిదాతీర్మానాన్ని నిరాకరించారు.

కోరం బెడద పరిష్కరించడం కోసాలని కేంద్రం ఆలోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

పార్లమెంటు ఉభయసభల్లోనూ కోరం నిబంధనను సవరించడానికి కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు తన శాఖపద్దులపై చర్చసందర్భంగా పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ సత్యనారాయణసిన్హా లోకసభలో చెప్పారు.

లోకసభ రాజ్యసభా సమావేశాలన్నింటా మొత్తం సభ్యత్వంలో 10వ వంతు మందివారైనా ఉండాలనిరాజ్యాంగంలో కోరం నిబంధనఉన్నది

చర్చ సందర్భముగా ఒక సభ్యుడు పార్లమెంటు సమావేశాలకు కోరం లోపిస్తున్నదంటే పార్లమెంటరీ కమిటీ వాళ్లనిట్ల సభ్యులకొరకు ఎదురుచూస్తోందో తెలుస్తున్నదని విమర్శించారు. ఇందుకు జవాబిస్తూ శ్రీ సిన్హా మాట్లాడుతూ పార్లమెంటులోనే ఉండాలని నియమంలేదనీ వారికి వైటర్ నిర్వహించవలసిన పనులు బాధ్యతలుకూడా ఉంటాయనీ భారతదేశానికి స్వాతంత్ర్యము ప్రసాదిస్తూ ప్రతిపాదించబడిన బిల్లును బ్రిటిష్ పార్లమెంటు చర్చించినప్పుడు 12 మంది మాత్రమే హాజరయిఉన్నారని కోరంలేకపోతే ఒక్క భారత పార్లమెంటుకు నిర్వర్తించ లక్షణము మాత్రమే కాదనీ వివరించారు.

కోరం లేకపోవడం ఒక్కొక్కసారి పార్లమెంటులో కోరంతెల్లు 15-20 సార్లు కూడా మోగించాల్సివచ్చి నట్లాయన పేర్కొన్నారు.

ప్రపంచంలోని ఇతర ప్రజాస్వామ్య దేశాల్లో పార్లమెంట్లు చర్చించేటంతగా కన్న చిలువగలసాధారణాంశాలు అధికంగా చర్చిస్తున్న అవకాశం మనపార్లమెంటుకే ఉందని ఆయనఅన్నారు. లోకసభ సమయంలో 43 శాతం సమయం శాసనరచనాత్మక కార్యక్రమాలకే కేటాయింపబడుతున్నదనీ ఇక్కడ వ్యవహారాలు అధిక వ్యవహారాలు చర్చకువచ్చినప్పుడు అనేకసాధారణాంశాల పరిశీలనకు అవకాశమేర్పడుతున్నదనీ శ్రీ సిన్హా అన్నారు. శాసనాలు తయారుచేసే కర్మాగారంగా పార్లమెంటును ప్రభుత్వం భావించడంలేదని సభ్యులు కోరినప్పుడు చర్చలు జరిపించడానికి శాసన కార్యక్రమము కూడా వాయిదాపేయడం సంభవిస్తున్నదనీ శ్రీ సిన్హా తెలిపారు

రహస్య రికార్డులు ఉద్యోగుల సామర్థ్యాన్ని సరిగా తెలపవు

శ్రీహరి ఒప్పుకోలు: యు.పి.ఎస్.సి పై గురించి రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ 62-63, 63-64, 64-65 సంవత్సరాల వార్షిక నివేదికల చర్చ సందర్భముగా రాజ్యసభలో తీవ్ర విమర్శ చెలరేగింది.

శ్రీ రత్నస్వామి (స్వతంత్ర), శ్రీ వి. సత్యపూ(కాం)లు యు.పి.ఎస్.సి విద్యావేత్త, ఎవరూ అధ్యక్షులుగా ఉండవలసిందుకు విమర్శించారు. యు.పి.యస్.సి బ్రిటిష్ హాయాంలాగే బ్యూరాక్రటిక్ వ్యవస్థనే కొనసాగిస్తున్నట్లు శ్రీ మూలే గుప్త (కమ్యూ) అన్నారు. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పై వ్యయం అధికంగా అవుతున్నదని శ్రీ రత్నస్వామి అన్నారు.

మూడు సంవత్సరాల నివేదికలపై ఒకేసారి చర్చలు జరిపిస్తున్న ప్రభుత్వపై విరివిమర్శించబడిందికూడా అనేక కార్యక్రమాలు ఒకేదిన్నల నివేదికలు వెలువెంటనే చర్చించడం వల్ల లేదు గాని అనివేదికలపై చర్చను చాలా వేయించాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని హోంశాఖలో మంత్రి శ్రీ జె. ఎల్. హాండీ అన్నారు. విద్యావేత్తలు యు.పి.ఎస్.సి అధ్యక్షులుగా నియమించబడే అవకాశం లేకపోయినా కమిషన్‌లో ముగ్గురు విద్యావేత్తలు సభ్యులుగా ఉన్నారని శ్రీ హాండీ చెప్పారు.

యు.పి.ఎస్.సి ఇంటర్వ్యూలకు తక్కువ మార్కులు వేయడంవల్ల విద్యార్థి స్థాయి పడిపోయినట్లు అనుకోరాదని సాధారణంగా కొంతమంది అభ్యర్థులు పండల స్థానాలు పొందినవారికే ఇంటర్వ్యూలకు పిలుస్తుంటారు కాబట్టి మిగిలినవారంతా పరాయివారు పొందినట్లు కాదని శ్రీ హాండీ వివరించారు.

ఉద్యోగుల పొరుగ్రామాన్ని కేటాయించే విషయంలో పెద్దకి కాకుండా అనర్హులు వంగాలుండని శ్రీ హాండీ ఒప్పుకుంటూ అందుకోసం పై పేరుమార్గంలో చేయాలన్నారు. యు.పి.ఎస్.సి ప్రకటించిన పదవులుకూడా తరువాత రద్దుచేయడానికి కారణం పొదుపువిధానంగాని శీఘ్ర ప్రభుత్వపాలనే మార్పుగాని అయిఉండవచ్చునన్నారు. పరిశీలనకు నిబంధనల ప్రకారం యు.పి.ఎస్.సి అధ్యక్షులతోపాటు అనధికారప్రభుత్వులకు కూడా పింఛన్‌లు లభిస్తాయన్నారు.

లోక సభ హక్కుల సంఘానికి ఫెర్నాండెజ్ తంతి నివేదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

హిందూ మజ్దూర్ పంచాయత్ ప్రధాన కార్యదర్శి జార్జి ఫెర్నాండెజ్ లోకసభ స్పీకర్‌కు పంపిన ఒక తంతిని స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ నేడు లోకసభా హక్కుల సంఘానికి నివేదించారు.

మార్చి 30న లోకసభా కార్యక్రమాన్ని స్పీకర్ ఆకస్మాత్తుగా నిలిపివేసి సమావేశం బాయిదా వేయవలసిన పరిస్థితుల్ని సంఘటనల్ని చర్చించడానికి రహస్యంగా సమావేశం కావాలని కొందరు సభ్యులు సూచించడంలో ఉద్దేశాలను సవాలుచేస్తూ తంతి పంపబడింది.

ఇటువంటి తంతులే శ్రీ హెచ్.వి. కామత్ మరికొద్దరు సభ్యులకు కూడా పంపబడ్డాయి.

ఈతంతిని సభాహక్కుల సంఘానికి పంపాలన్న శ్రీ కామత్ ప్రతిపాదనపై స్పీకర్ తంతిని హక్కుల సంఘానికి పంపారు.

1888వ శకస సంవత్సర రాష్ట్రీయ పంచాంగం

పన్నెండు భాషలలో ప్రచురణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

గత శకం 1888వ తేదీలో ప్రారంభమైన 1888వ శకసంవత్సరపు (1966-67వ సంవత్సరం) రాష్ట్రీయ పంచాంగం, ఇంగ్లీషు, హిందీ, సంస్కృతం, బెంగాలీ, ఉర్దూ, ఒరియా, మరాఠీ, గుజరాతీ, తమిళం, తెలుగు, మలయాళం, కన్నడము మొత్తం 12 భాషలలో ప్రచురించబడింది. తిథి, వర్జం, వారం, నక్షత్రాలు, ఏకాదశి, పర్వదినాలు గురించినతదితరవివరాలు తెలిపారు. ఈ పంచాంగం వెల 25 పైసలు మాత్రమే. ప్రచురణ విభాగం మేనేజరుకు (న్యూఢిల్లీ-6) వ్రాసి తెప్పించుకోవచ్చును.

వివాహములకు క్రొత్త సరుకులు
NN CLOTH MERCHANT
నలకంఠం నర్సిములు
బట్టల దుకాణం
ESTD. 1914
సుల్తాన్ బజారు, హైదరాబాద్. ఫోన్: 41967

ప్లాట్లు అమ్మకం

హిమాయత్‌నగర్, స్వతంత్రపార్టీ ఆఫీసు వద్ద మరియు హిమాయత్‌నగర్‌లో తాజమహల్ హోటల్ వద్ద "నటరాజ్ విల్లా" ప్రక్కన మున్సిపల్ లేఔట్, నల్లడివిజన్ చేసిన ప్లాట్లు నెం. 4 5, 6, 7, 9, 10, వైశాల్యం 350, 287 427, 346, 490, 567 చ.గజములు, మరియు ప్లాట్లు: 1, 8, 5, వైశాల్యం 288, 550, 368, చ.గజములు గలవి అమ్మకమునకు గలవు.

సంప్రదించండి:

సుందర్ బాబు

8-6-779, హిమాయత్‌నగర్, తాజ్‌మహల్ హోటల్ వద్ద, ఫోన్: 24464.

కేంద్ర ఆహారశాఖ ఉద్యోగుల నిరసనదినం

హైదరాబాదు, ఏప్రిల్ 4

అఖిల భారత కేంద్ర ఆహార ఉద్యోగులు, ఎట్టి గ్యారంటీలు లేకుండా తమను ఆహార కార్పొరేషన్ సర్వీసుకు టాన్స్‌ఫరు చేస్తున్నందుకు నిరసన తెలుపుతున్నారు. నేడు నిరసన దినోత్సవం జరిపి తమ ఆందోళనను వ్యక్తం చేయదలచారు.

ఈసందర్భంలో ఆహార కార్పొరేషన్ కార్యాలయంనుండి సాయంత్రం ఐదుగంటలకు ఊరేగింపు బయలుదేరుతుంది. ఊరేగింపు ఎగ్జిబిషన్ మైదానం చేరిన తర్వాత అచ్యుతశ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షతన బహిరంగసభ జరుగుతుంది.

కేంద్రఆహారమంత్రిత్వశాఖ క్రింద పనిచేస్తున్న ఇరవై వేల మందికి ప్రస్తుతం వర్తిస్తోదనవల్ల హానికరుగుతుందని ఉద్యోగుల సంఘ బాధ్యులు వివరించారు.

నిస్పృహలో పడిన ప్రతిపక్షాల ఎత్తులు

మధ్యప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తల సదస్సులో శ్రీ కామరాజు వివరణ

భోపాల్, ఏప్రిల్ 4

వచ్చే సాధారణ ఎన్నికల తర్వాత కూడా కాంగ్రెసుపార్టియే అధికారానికి వస్తుందని గ్రహించే ప్రతిపక్ష పార్టీలు హింసాచర్యలకు దిగారని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీకామరాజ్ అన్నారు

మధ్యప్రదేశ్ కాంగ్రెసు కార్యకర్తల సదస్సులో ప్రసంగిస్తూ ప్రజాస్వామ్య నిర్వహణలోనూ ప్రతిపక్షాలవారు అడ్డుపడుతున్నారని అరోపించారు.

ఇతర పార్టీలకు మద్దతిచ్చి కాంగ్రెసును బలహీనపరచ చూస్తున్నవారొందరు పెట్టుబడిదారులను బలిపెట్టి వుండాలని హెచ్చరించారు. సంపద కొద్దిమంది చేతులలో కేంద్రీకరించబడగూడదని కాంగ్రెసు చెబుతున్నదే కప్ప, పెట్టుబడిదారులకు కాంగ్రెసు విరోధి కాదు అన్నారు.

కూలీకి రైతుకు జీవన ప్రమాణములో తేడా బహుతక్కువగా ఉన్నదనీ అందుచేత వ్యావసాయిక పారిశ్రామిక రంగాలలో అధికకృషి జరుగాలని కాంగ్రెసు అధ్యక్షులు సూచించారు.

పెట్టుబడిదారులకు ఆర్థికసహాయం ప్రస్తుతానికే, రైతులూ ప్రభుత్వము ఆర్థికసహాయాన్ని చేయాలన్నారు.

దేశంలో ఆకలిచావులు సంభవించలేదు

రాజ్యసభలో మంత్రి శ్రీ గోవిందమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

దేశంలోనిప్రాంతంలోనూ ఆకలిచావులు సంభవించలేదని ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ పి. గోవిందమీనన్ రాజ్యసభలో చెప్పారు

మైసూరు, ఒరిస్సా రాష్ట్రాలకు చెందిన సభ్యులు తమరాష్ట్రాలలో కరువు పరిస్థితులు ఏర్పడిన వార్తలను ప్రస్తావించారు,

ఆహారధాన్యాల కొరత ఉన్నప్పటికీ అన్నిరాష్ట్రాలకూ తగినంతఆహార పదార్థాలను సప్లయి చేస్తున్నట్లు మంత్రితెల్పారు.

మిగులు రాష్ట్రమైన ఒరిస్సాలో ఆకలిచావులు సంభవించినట్లు ఒక సభ్యుడు చెప్పగా, అవి ఏయే రాష్ట్రాలు ప్రభుత్వం విచారించగా అవి ఆకలిచావులు కావని తేలినట్లు ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

మరొక సభ్యుడు సమాధానము చెబుతూ, దేశప్రజలలో ఎంతమంది ఆహార లోపంవల్ల బాధపడుతున్నదీ ప్రభుత్వంవద్ద అంచనాలులేవని మంత్రి అన్నారు.

ఆంధ్రలో నీటికి, ఆహారానికిత్రవ కొరత ఏర్పడితే, ఫయినాన్సు కమిషన్ సూచించినట్లు రు 75 లక్షలను ఖర్చుచేస్తామని మరొక సభ్యుడు మంత్రి సమాధానం చెప్పారు.

ఆంధ్ర పరాభవ సం॥
చైత్రశుద్ధ పూర్ణిమ
సా 4-43 హస్త రా 7-10
ఉదయ 6-34
పునః రాత్రి 2-28 మొ: 3-56 వరకు
హనుమజ్జయంతి
(శాలివాహనశకము: 16-1-1888)
5-4-1966 మంగళవారము

గోలకొండపత్రిక

భాస్వ సం. 5వ సంపుటము

5 ఏప్రిల్ 1966 మంగళవారం

ప్రధాన మంత్రి పర్యటన

—(o)—

భారత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధి పదిరోజులపాటు విదేశాలలో పర్యటన గావించినారు. ఈ పర్యటన నూటికి నూరుపాళ్లు విజయవంతముగా ముగిసినదని నిస్సందేహముగా చెప్పవచ్చును. మన దేశములోని ముఖ్యరాజకీయ పక్షాల నాయకులందరును శ్రీమతి ఇందిరను అభినందించి, యీ పర్యటనలో ఆమెచేసిన కృషిని యేకగ్రీవముగా హర్షించియున్నారు. విదేశాల పర్యటన అనుభవము శ్రీమతి ఇందిరకు కొత్తది కాదు; స్వర్గీయులైన పితృవాదులవెంబడి ఆమె అనేక పర్యాయములు విదేశ పర్యటన గావించి, ఆ దేశాల నాయకులతో మంచి పరిచయము కలిగించుకొనియున్నది. కాని ప్రధాన మంత్రిగా మాత్రము ఆమె యీ దేశాలకు వెళ్ళుట ఇదియే ప్రథమ పర్యాయము. స్వర్గీయ లాల్ బహద్దూర్ శాస్త్రి నిశ్చయించిన అమెరికా పర్యటన బాధ్యత శ్రీమతి గాంధి స్వీకరించి, ప్రశంసనీయముగా నిర్వహించినది.

ఈ పర్యటనలో శ్రీమతి గాంధి ఫ్రాన్సు, అమెరికా సంయుక్తరాష్ట్రాలు, ఇంగ్లండు, సోవియటు రష్యా దేశాలకు వెళ్ళి వచ్చినది ఇందులో మొదటి మూడు ప్రజాస్వామిక రాజ్యాలు; నాలుగవ దేశమైన రష్యా మనకు గడచిన కొన్ని సంవత్సరాలలో సర్వవిధాల అక్కరకు వచ్చిన చుట్టమేకాక జనవరి నెలలో తాష్కెంట్ ఒప్పందానికి కారణభూతమైన మిత్రదేశము. కొన్ని విషయాలలో స్వల్పమైన అభిప్రాయభేదాలు ఉన్నప్పటికిని అమెరికా మనకు, మన పంచవర్ష ప్రణాళికలకు అపారమైన సహాయము గావించిన మిత్రదేశము. శ్రీమతి గాంధి పర్యటన ఫలితముగా అమెరికా – ఇండియా దేశాల మధ్య మైత్రి మరింత దృఢపడినది. మన ఆహార సమస్యా పరిష్కారానికి, మన ఆర్థికాభివృద్ధి ప్రణాళికల అమలుకు అమెరికా నుండి పుష్కలమైన సహాయము వాగ్దానము చేయబడినది. అమెరికా అధ్యక్షులు, అమెరికా ప్రభుత్వము శ్రీమతి ఇందిరపట్ల చూపిన గౌరవాభిమానములు అద్వితీయమైనవి అమెరికా ప్రజల ఆదరమును మన ప్రధాన మంత్రి చూరగొనినది. ఫ్రాన్సు, ఇంగ్లండులలో కూడ మన ప్రధాన మంత్రికి హార్దికమైన సుస్వాగతము లభించినది. సోవియటు యూనియన్ ప్రభుత్వము మన ప్రధాన మంత్రిని అత్యంతముగా గౌరవించి ఆదరించినది. ఈ విధముగా శ్రీమతి ఇందిరా గాంధి పర్యటన ఉద్దేశము సంపూర్ణముగా సఫలమైనదని చెప్పవచ్చును. మన దేశమును గూర్చి కొన్ని విషయాలలో వ్యాపించి యుండిన అపోహలను దురభిప్రాయాలను తొలగించి మన దేశ విధానాలను సరిగా వ్యాఖ్యానించుటకొరకు యీ పర్యటన చాల చక్కగా ఉపయోగపడినది.

ప్రత్యేకముగా కాశ్మీరు సమస్యను గూర్చి భారతదేశ సరిహద్దులకు చైనా దురాక్రమణ ప్రమాదమును గూర్చి పాకిస్తాన్–చైనాల అపవిత్ర స్నేహమును, తత్ఫలితముగా భారతదేశానికి జరుగగల ప్రమాదమును గూర్చి శ్రీమతి ఇందిరా గాంధి అమెరికాలో జరిపిన ప్రసంగాలయందు సహేతుకముగా వివరించినది. అంతేకాదు, పాకిస్తాన్‌కు యే విధమయిన సహాయము చేసినప్పటికిని, దానివలన చైనాకు లాభము కలుగగలదను సత్యమును కూడ శ్రీమతి గాంధి యుక్తియుక్తముగా ఉద్ఘాటించినది. కొంతకాలము నుండి ఇండియా – అమెరికాల మధ్య యేర్పడిన అఖాతము మీద శ్రీమతి ఇందిర దృఢమయిన వంతెనకట్టి వచ్చినది. ఇంగ్లండు ప్రధాన మంత్రి మిస్టర్ విల్సన్‌తో గూడ శ్రీమతి ఇందిర ప్రయోజనకరమయిన సంభాషణలను జరిపినది. ఫ్రాన్సు అధ్యక్షునితో శ్రీమతి ఇందిర జాతీయ అంతర్జాతీయ సమస్యలను గూర్చి ఉపయోగకరమయిన చర్చలను కావించినది. సోవియటు నాయకులతో జరిపిన సంభాషణల సందర్భమున తాష్కెంట్ ఒప్పందము తరువాత పాకిస్తాన్ వైఖరిని, చర్యలను శ్రీమతి ఇందిర చక్కగా వివరించి, తత్ఫలితమయిన పరిణామాలను సూచించినది. ఈ విధముగా మన ప్రధాన మంత్రి యీ దేశాలలో భారతదేశ విధానాలను సమంజసముగా సహేతుకముగా వ్యాఖ్యానించి, యీ దేశాలతో మైత్రిని దృఢతరము గావించినది. అంతర్జాతీయ రంగములో ప్రధానపాత్ర నిర్వహించుచున్న ప్రపంచ దేశాలతో భారతదేశానికి సుహృద్భావ పూరితమయిన సంబంధాలను అభివృద్ధి గావించిన శ్రీమతిఇందిరాగాంధిని భారత ప్రజలు హృదయ పూర్వకముగా అభినందించుచున్నారు.

మద్రాసులో ధాన్యం రాలుబడి 16 శాతం తగ్గుదల

మద్రాసు, ఏప్రిల్ 4

మద్రాసు రాష్ట్రంలో ఈ యేడాది పరివంటరాలుబడి క్రిందచేడుకన్న 16 శాతము తక్కువ ఉంటుందని అంచనా స్తున్నారు.

1964-65లో అంతమయి నబదేళ్ళలో సరాసరి పంటరాలుబడి 2888800 టన్నులుండి, క్రిందచేడు 2772300 టన్నులు పంట లభించింది. ఈయేడు 2329400 టన్నుల ధాన్యము చేతికి అందుకుబడబడుతున్నారు. వర్షాభావంవల్ల చెరువులలో నుండి రిజర్వాయర్ల నుండి సేద్యానికి వదిలినంతనీరు అందనందు వల్ల రాలుబడితగ్గిందట.

ఆర్. టి. సి. చే టూరిస్టు టాక్సీల నిర్వహణ

మొత్తము నగరంలో టాక్సీ సర్వీసు నిర్వహించే ఉద్దేశం విరమణ

(మా విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 4

రోడ్డురవాణా సంస్థవారు తొలుత ప్రయోగాత్మక ప్రాతిపదికపై టూరిస్టు టాక్సీలను నడుపనిశ్చయించినట్లు తెలుస్తున్నది. నగరములో టాక్సీ డ్రయివర్లు మీటర్ల ప్రకారము నడుపక వారి ఇష్టము వచ్చినట్లు గుత్తాపద్ధతిన టాక్సీలు నడుపడము అధిక ప్రజలకు అసౌకర్యము ఏర్పడడమూ పోలీసు అధికారులు ఈ అసౌకర్యాన్ని తొలగించగల సమర్థతచూపక పోవడం మూలముగా రోడ్డురవాణా ఆలోచిస్తుందట.



శ్రీరామనవమి సందర్భంలో రాష్ట్రసమాచార పౌరసంబంధాలశాఖవారు గాంధీభవనంలో ఏర్పాటుచేసిన హరికథ కాలక్షేపానికి పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ టి. వి. రాఘవులు అధ్యక్షత వహించారు. నర్సాపురంకు చెందిన హరికథధరత్న శ్రీ దీక్షితదాస్ బృందం "కుశలవవిజయం" పై హరికథగానం చేశారు.

చంద్రునిచుట్టూ లూనా-10 పరిభ్రమణ ప్రారంభం

రోదసీ పరిశోధనలో సోవియట్ సాధించిన మరొక మహావిజయం

మాస్కో, ఏప్రిల్ 4

రష్యా ప్రయోగించిన లూనా-10 చంద్రునిచుట్టూ తిరగటం ప్రారంభించినదని నేడు అధికార రీత్యా ప్రకటించబడింది.

గత బుధవారంనాడు ఇది ప్రయోగించబడింది. చంద్రునిచుట్టూ మానవ నిర్మిత ఉపగ్రహం తిరగటం ఇదే ప్రథమం.

ఈ వార్తను రష్యా కమ్యూనిస్టు పార్టీ 23 వ కాంగ్రెసు మహాసభలో ప్రకటించారు

లూనా-10 పంపిన అంతర్జాతీయ గీతాలాపనను పాత్రికేయులు వినినప్పుడు, వారు పెద్దగా హర్షధ్వానాలుచేశారు.

భారత కాలమానం ప్రకారం సోమవారం అర్ధరాత్రి 13-14 గంటలకు లూనా-10 చంద్రునిచుట్టూ తిరగటం ప్రారంభించింది.

అది సన్నిహితంగా వచ్చినప్పుడు లూనా-10 చంద్రునికి 217 మైళ్ళ దూరం వుంటున్నది. మూడుగంటల కొక్కసారి అది చంద్రునిచుట్టూ పరిభ్రమిస్తున్నది.

గత శుక్రవారంనాడు శాస్త్రవేత్తలు చాన్సు గమన మార్గాన్ని విజయవంతంగా మార్చడంవల్ల ఈవిజయం సాధించబడింది.

లూనా-10 లో శాస్త్ర పరికరాలున్నాయి. అది సేకరించిన సమాచారాన్ని భూమిమీది కంట్రోలు కేంద్రానికి పంపుతున్నది.

తొలి మానవ నిర్మాణ ఉపగ్రహాన్ని భూమిచుట్టూ తిరిగేట్టు చేసిన ఘనత రష్యాకేదక్కింది. ఇదేవిధంగా చంద్రునిచుట్టూ లూనాను తొలిసారి తిప్పగలిగిన ఘనత ఆ దేశానికే దక్కింది.

తెలంగాణ వెనుక బడిన తరగతులయువజన సభ

హైదరాబాదు, ఏప్రిల్ 4

తెలంగాణ వెనుకబడిన తరగతుల షెడ్యూల్ కులాల యువజనుల సమావేశము నిన్న ఇక్కడ స్వస్తిక్ హాలులో జరిగింది. యువజన నాయకుడు శ్రీ యన్. సోమన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశములో మే 1966లో వైసంఘ యువజనుల మహాసభలు జరపాలని ఏకగ్రీవముగా నిర్ణయించారు.

ముఖ్య కాంగ్రెసు నాయకులు శ్రీ చదలవాడ విశ్వయ్యను ఆహ్వానసంఘము అధ్యక్షులుగా, శ్రీ యన్ సోమన్నను కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

అతర్వాత శ్రీయుతులు గోపాలరావు, రంగారావు, కె శివమ్, రాంప్రసాద్ సత్యప్రసాదు, తదితరులు ప్రసంగించారు.

శ్రీ వి నర్సయ్య వందన సమర్పణము చేశారు.

సంస్థ టాక్సీలను నడుపాలని మునుపు భావించిందిగాని ఆ అభిప్రాయము ఇప్పుడు ఆర్.టి.సి. కూడా విరమించుకున్నట్లు తెలుస్తున్నది. బాగాటూరిస్టు టాక్సీల ఏర్పాటుఉద్దేశించబడుతున్నది.

ప్రథమముగా ఆరు టూరిస్టు టాక్సీలు త్వరలో ఆర్.టి.సి. ప్రవేశపెడుతుంది. వీటిని సిటీ బస్ డిపోవద్ద ఉంచుతారు రిజర్వేషన్ పద్ధతిపై ఈ టాక్సీలను ఎవరైనా ఎంత దూరానికైనా వాడుకోడానికి అవకాశము ఉంటుంది. ఈపద్ధతి లాభదాయకంగా తనిపిస్తే ఈటూరిస్టు టాక్సీల సంఖ్యనే ఎక్కువ చేయడానికి ఆర్.టి.సి. ఆలోచిస్తుందట.

గమనిక

నివాటోత్సవం మా పత్రిక ఫోర్మెన్ శ్రీ కె. సుబ్బారావు ఆకస్మికంగా మరణించారని తెలియగానే సంతాప సూచకంగా కార్యాలయం మూసివేశాము. అందువల్ల నిన్నటి (4-4-66) నాటి "గోలకొండ పత్రిక" వెలువడలేదని పాఠకులు పత్రికలు, ప్రకటనకర్తలు గమనింప ప్రార్థన.

మేనేజరు,

గోలకొండపత్రిక

కాంగ్రెసు ఓటమికి స్వతంత్ర పార్టీ కృషి చేస్తుందని పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ గౌతులచ్చన్న వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 4

కాంగ్రెసును అధికారము నుండి దింపివేయాలన్న మితవాద కమ్యూనిస్టు నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, ప్రజాపార్టీ నాయకులు శ్రీ తెన్నేటి విశ్వనాథం వ్యక్తపరచిన అభిప్రాయాన్ని స్వతంత్ర పార్టీ రాష్ట్రశాఖ అధ్యక్షులు శ్రీ గౌతులచ్చన్న బలపరచారు.

ప్రతిపక్షాల పార్టీల విధానాలూ భిన్నమైనవి కనుక ఉమ్మడి ఎన్నికల ప్రణాళిక రచనలు వీలుగాదని శ్రీ లచ్చన్న అన్నారు.

ప్రతిపక్షాలన్నీ కలసికట్టుగా వ్యవహరిస్తే ప్రజాభిమానాన్ని కోల్పోయిన కాంగ్రెసు ప్రభుత్వాన్ని 1952లోవలె 1967లో కూడా ఓడించవచ్చన్నారు.

కాంగ్రెసు ప్రభుత్వాన్ని అధికారం నుండి దింపివేయాలన్న తలంపుతోనే స్వతంత్రపార్టీ ఎన్నికలకు తయారవుతున్నదని పేరుకు పోటీ చేయటంకాక తమ అభ్యర్థి తప్పక గెలవగలడన్న చోట్లనే పోటీ చేస్తామన్నారు.

తమ పార్టీ విధానాలకు కట్టుబడి వుంటూ కాంగ్రెసును ఓడియేటకు ప్రజాస్వామిక ప్రతిపక్షాలతో చేతులు కలుపుతామని చెప్పారు.

మే ఒకటి, రెండు తేదీలలో తమ పార్టీ సమావేశం విజయవాడలో జరుగుతుందనీ ఆ సమావేశంలో తమ ఎన్నికల విధానంపై నిర్ణయం జరుగుతుందన్నారు.

తమపార్టీ 120 శాసనసభ స్థానాలకు పోటీ చేయాలని అనుకొంటున్నామనీ పరిస్థితావరణం అనుకూలముగా వుంటే ఇంకా ఎక్కువ స్థానాలకే పోటీ చేస్తామని శ్రీ లచ్చన్న చెప్పారు.

లోకసభకు 8-18 సీట్లకు పోటీ చేయవచ్చన్నారు.

చిత్తూరు నుండి శ్రీ ఎన్.జి.రంగా, రాజంపేటనుండి శ్రీ నరసింహారెడ్డి, తిరుపతినుండి శ్రీ సిద్ధయ్యమూర్తి, కర్నూలు నుండి శ్రీ గడ్డిలింగన్న, అనకాపల్లి నుండి శ్రీ వి. వి. రమణ, పార్వతీపురంనుండి శ్రీ వి. నరసింహారావుదొర, శ్రీకాకుళము నుండి శ్రీ లచ్చన్న పార్లమెంటుకు పోటీ చేస్తారని చెప్పారు. శ్రీ లచ్చన్న తమ నియోజకవర్గమైన సోంపేట నుండి శాసన సభకు కూడా పోటీ చేస్తారన్నారు.

ఎన్నికల నర్దుబాట్ల విషయం సంప్రదించుదామని శ్రీయుతులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, శ్రీ తెన్నేటి విశ్వనాథం తమపార్టీ వారికి సూచించారనీ వరస్వత వ్యతిరేకాభిప్రాయాలగల పార్టీల మధ్య ఇటువంటి ఏర్పాటు వీలు కాదనీ తాము చెప్పామని శ్రీవి రామగోపాల్ నాయుడు చెప్పారు.

కాస్పూరులో భారీ రసాయన ఎరువుల కర్మాగారం

ఏర్పాటుకు ఇండియన్ పీరియల్ కెమికల్ ఇండస్ట్రీసు నిర్ణయం

లండన్, ఏప్రిల్ 4

మూడుకోట్ల పౌనుల ఖర్చుతో పెద్ద రసాయన ఎరువుల కర్మాగార నిర్మాణానికి భారత ప్రభుత్వము ఇండియన్ పీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ అన్న బిటిష్ సంస్థకు లైసెన్సు ఇచ్చింది ఈకర్మాగారము కాస్పూరు వద్ద ఏర్పాటవుతుంది.

కర్మాగార నిర్మాణము 1969 కే పూర్తవుతుంది. ఆకాలంలో ఇంత వరకూ ఇంతపెద్ద ఎరువుల కర్మాగారము లేదు.

ప్రాథమిక దశలో ఈ కర్మాగారం మూడు లక్షల టన్నుల అమోనియా ఉత్పత్తి చేస్తుంది. 450,000 టన్నుల యూరియా తయారీకివినియోగపడుతుంది

ఈ కర్మాగారానికి ఐరోపా నూనె శుద్ధి కర్మాగారమునుండి పాలు కు 250,000 టన్నుల సల్ఫ్‌ఆమ్లం భారత ప్రభుత్వము సప్లయిచేయుటకు అంగీకరించింది.

క్రొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

కేంద్ర మంత్రులు శ్రీయుతులు చాగ్లా, సంజీవరెడ్డి, ఆళోకమెహతా, జి. యస్. పాఠక్, ఫఖరుద్దీన్ అలీ అహమద్‌లతోసహా 59 మంది క్రొత్తగా రాజ్యసభకు ఎన్నికైన సభ్యులు నేడు ప్రమాణ స్వీకారం చేశారు.

క్రొత్త సభ్యులను ఆహ్వానిస్తూ రాజ్యసభ అధ్యక్షులు డా॥ జాకీర్ హుసేన్ స్వాగతం పలుకగింపారు

చంద్రమండలానికి రష్యా ప్రయోగించిన లూనా-10

చంద్రునిచుట్టూ తిరుగుతున్నట్లు పశ్చిమరాజధాని శాస్త్రవేత్తల ఊహ

మాస్కో ఏప్రిల్ 4

సోవియట్ యూనియన్ ప్రయోగించిన లూనా-10 అంతరిక్షనౌక చంద్రునిచుట్టూ తిరగటం ప్రారంభించినదని పశ్చిమరాజధాని శాస్త్రవేత్తలు ప్రకటించారు.

లూనా-10 పంపుతున్న సంకేతాలను బట్టి అది చంద్రునిచుట్టూ తిరగటం ప్రారంభించినట్లు బోడెన్ జాంకు లోని బిటిష్ శాస్త్రవేత్తలు, జర్మనీలోని బోచం రోదసీ పరిశోధనా సంస్థలోని శాస్త్రవేత్తలూ ఊహిస్తున్నారు

సోవియట్ శాస్త్రవేత్తలుమాత్రం ఇంతవరకూ ఈవిషయంపై ఎట్టి ప్రకటనా చేయడంలేదు. ఈవిజయవార్తను నేడు కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు సమావేశంలో ప్రకటిస్తారని భావించబడుతున్నది.

చిత్తశుద్ధితో తాష్కెంట్ ఒప్పందము అమలు

భారత ప్రభుత్వ కృత నిశ్చయముగా మాస్కోలో జరిగిన పత్రికా ప్రతినిధులగోష్ఠిలో ప్రధాని వివరణ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 4

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి గతరాత్రి ప్రత్యేక సోవియట్ విమానములో ఢిల్లీ చేరుకొన్నారు. పాలం విమానాశ్రయములో పలువురు ప్రముఖులు వీరికి స్వాగతమిచ్చారు ఉపరాష్ట్రపతి, కాబినెట్ మంత్రులు, విదేశీరాయబారులు, పార్లమెంట్ సభ్యులూ, సీనియరు ఉద్యోగులు స్వాగతమిచ్చిన వారిలో ఉన్నారు.

భారతదేశపు మిత్రులు పలువురను కలసికొని రాగలిగినందుకు తమ ఆనందాన్ని ప్రధాని వ్యక్తము చేశారు.

పర్యటనానుభవాలను వివరించమని పత్రికా ప్రతినిధులు కోరగా, మాము పార్లమెంటులో త్వరలో ప్రకటన చేయనున్నాము కనుక ఇపుడు ఏమీ చెప్పలేమని ప్రధాని అన్నారు.

అమెరికా అధ్యక్షులు జాన్సన్, బ్రిటిషు ప్రధాని విల్సన్, ఫ్రెంచిఅధ్యక్షులు డిగాల్, సోవియట్ ప్రధాని కోసిగిన్‌లను భారత దేశము సందర్శించాల్సిందిగా తాము ఆహ్వానించామని, ఆఆహ్వానాన్ని వారు స్వీకరించారనీ ప్రధాని చెప్పారు.

లండన్‌లో బ్రిటిషు ప్రధానితో సంప్రదించిన అనంతరము భారత ప్రధాని మాస్కో వెళ్ళారు.

నిన్న వీరు సోవియట్ నాయకులతో సంప్రదింపులు జరిపారు రష్యా విదేశాంగమంత్రి గ్రోమికో భారత రాయబారి శ్రీ కౌల్, విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ ఝాలు కూడా సమావేశములో పాల్గొన్నారు. సంప్రదింపులు హృద్యాత్మకవాతావరణంలో కొనసాగినట్లు సోవియట్ వార్తాసంస్థ టాస్ ప్రకటించింది.

నిన్నమాస్కో విమానాశ్రయంలో సోవియటు నాయకులు భారత ప్రధానికి ఘనమైన వీడ్కోలిచ్చారు. వీరితో ఉత్సాహపూర్వక అధ్యక్షులు శ్రీమతి యెడ్గార్ నానకిద్దినోవా కాష్మోటు వరకూ వచ్చారు.

మాస్కో విమానాశ్రయములో జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశములో ప్రసంగిస్తూ, తాష్కెంటు ప్రకటన జరిగిన తరువాత సంభవించిన పరిణామాలను సోవియట్ ప్రధాని కోసిగిను వివరించినట్లు శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు. రెచ్చగొట్టే చర్యలు జరుగుతున్నప్పటికీ, తాష్కెంట్ ఒప్పందాన్ని చిత్తశుద్ధితో అమలు జరుపాలన్నదే భారత ప్రభుత్వ ఆకాంక్ష అని చెప్పారు. భారత-పాకిస్తాన్ దేశాల స్నేహ సంబంధాలు పెంపొందాలన్నదే తమ ఆశయమన్నారు.

సోవియట్ ప్రధాని కోసిగిన్, కాబూల్ ఉభయదేశాలకూ ఆసక్తిదాయకమైన విషయాలను చర్చించినట్లు భారత ప్రధాని చెప్పారు. తాష్కెంట్ ప్రకటన, వియత్నామ్, భారత-సోవియటు సహకార సమస్యలను చర్చించినట్లు చెప్పారు.

తమ అంతర్జాతీయ పర్యటన సందర్భములో భారతదేశానికి ఆర్థిక సహాయము సంపాదించేందుకు ప్రత్యేక ప్రయత్నము చేయలేదనీ. వివిధ అంతర్జాతీయ సమస్యల విషయములో సంప్రదింపులు జరిపామనీ చెప్పారు.

వియత్నాం యుద్ధాన్ని ఆపటానికి మీరు సూచించే మార్గము ఏమిటని ఒక రష్యా విలేఖరి ప్రశ్నించారు. ఈ విషయములో తాము ఎట్టి పరిష్కార మార్గాన్నిసూచించలేమనీ, కాని వియత్నామ్‌లో త్వరలో శాంతి నెలకొనాలని భారత ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నదనీ, దానికి మార్గమేమిటో తమకు తోచటములేదనీ భారత ప్రధాని అన్నారు,

మరొక ప్రశ్నకు సమాధానము చెబుతూ, భారత-సోవియట్ దేశాల మిత్ర సంబంధాలు దృఢతరము చేయటానికి కృషి చేస్తామని అన్నారు.

భారత - పాకిస్తాన్ వాయకులు సోవియటులో సమావేశమయ్యే అవకాశము ఉన్నదా అన్నప్రశ్నకు సమాధానము చెబుతూ ముందు మంత్రివర్గ స్థాయి సమావేశాలలో ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి అవకాశము గలిగించిన తర్వాత, ఈ విషయాన్ని ఆలోచించవలసి ఉంటుందన్నారు.

మరొక ప్రతినిధుల సమావేశములో రష్యా ప్రధాని కోసిగిన్ ప్రసంగించారు.

తాష్కెంటి సంప్రదింపులవల్ల దృఢతరమైన భారత - సోవియటు మైత్రి సంబంధాలు మరింతవటిష్ఠంకావటానికి తాము కృషి చేస్తామని కోసిగిన్ చెప్పారు. భారత - సోవియటు మైత్రిని శ్రీమతి ఇందిరాగాంధి ప్రతిరూపమని వర్ణించారు.

తాము భారత దేశము సందర్శించటానికి ఇంకా తేదీ నిర్ణయము జరగలేదన్నారు.

భారత ప్రధాని మాస్కో ఆగమన వార్తను రష్యా పత్రికలు మొదటి పేజీలలో ప్రముఖముగా ప్రకటించాయి,

9 వ తరగతి ఉపవాచకానికి పోటీ

ఉత్తమ గ్రంథానికి రూ 5 వేల బహుమానం

హైదరాబాదు, ఏప్రిల్ 4

ఆంధ్రప్రదేశ్‌లో పాఠ్య పుస్తకాల జాతీయకరణం పథకం క్రింద 1967-68 లో 9 వ తరగతి (నూతన) కి హాండ్ రీడర్లు గ్రంథముగా ప్రవేశపెట్టడానికిగాను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక పోటీ ఏర్పాటుచేయుటానికి నిర్ణయించింది. తెలుగు, హిందీ, ఇంగ్లీషు భాషా రచయితలనుండి ఈ పోటీకి పుస్తకాలను ప్రభుత్వం ఆహ్వానిస్తున్నది.

పోటీకివచ్చిన మూడుభాషల పుస్తకాలలో (తెలుగు, హిందీ, ఇంగ్లీషు) ఒక్కొక్క ఉపవాచకానికి (సప్లిమెంటరీ రీడర్స్) రూ. 5 వేలు చొప్పున బహుమానం ఇస్తారు. కాపీరైటు ఇచ్చివారాలు ప్రభుత్వానికే వుంటాయి.

పుస్తకాలను పోటీకి పంపవలసిన చివరి తేదీ 12 సెప్టెంబరు 1966 ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖాధికారి కార్యాలయం-హైదరాబాదుపేర పుస్తకాలు పంపవలసి వుంటుంది. ఇతర వివరాలకోసం పై కార్యాలయానికి వ్రాసి తెలుసుకోవచ్చును.

+ ...

వ్యవసాయ పురోభివృద్ధికి రైతులకు ఋణ సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

వ్యవసాయ పురోభివృద్ధికి, ముఖ్యముగా రైతులకు ఋణ సౌకర్యాలు కల్పించి దిగువ స్థాయిలో సహకారోద్యమాన్ని పటిష్టం చేయడంలో సహకారస ఘాల పాత్రను గురించి కేంద్ర ఆహార మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యము తమ మంత్రిత్వ శాఖ పార్లమెంటు సభ్యులు ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో ఇటీవల వెల్లడించారు. సహకారసంఘాలను పునర్వ్యవస్థీకరించవలసిందిగా పలువురు సభ్యులు సూచించారు. గ్రామప్రాంతాలలో కేంద్ర సహకార బాడంబార్డ్ సంఘాలను నెలకొల్పాలన్న ప్రతిపాదన చర్చకు వచ్చింది. సహకారసంఘాలపై వత్తిడి అధికంకాకుండాచేయాలని మరికొందరు సూచించారు.

కేంద్ర సహకారశాఖ 1965-66వ సంవత్సరపు వార్షిక నివేదికను యీ సమావేశంలో చర్చించారు. ఆ శాఖ సమీక్షా సంవత్సరంలో సాధించిన విజయాలను సభ్యులు ప్రశంసించారు. సమీక్షా కాలంలో సహకార సంఘాల సంఖ్య పెరిగినదనీ, అవి ఘాలు ఇచ్చిన స్వల్పకాలిక, దీర్ఘకాలిక ఋణాల మొత్తం రూ 490 కోట్లనీ, చక్కర్ల ప్రణాళికలో ఈ లక్ష్యం రూ 650 కోట్లనీ, అంతర్జాతీయ సహకార సంఘం కార్యక్రమాలను సమన్వయపరచడానికి సహకార సంఘాల కేంద్ర రిజిస్ట్రీకును నియమించడం మొదలయిన చర్యలను తీసుకున్నదనీ సమావేశంలో తెలియజేయబడింది.

వివిధ రాష్ట్రాలలో సహకార వ్యవసాయక ఘాల నిర్వహణపట్ల సభ్యులు ఎక్కువ శ్రద్ధా కుతూలు ప్రదర్శించారు. పటు కీటనాశకాల ద్వారా రైతులకు సమగ్రమైన రక్షణ ఇవ్వడానికి ఒక బిల్లు త్వరలో పార్లమ

రామగుండం నుండి త్వరలో విద్యుచ్ఛక్తి సక్రమ సరఫరా

శాసనమండలిలో మంత్రి హామీ

హైదరాబాద్, ఏప్రిల్ 4

రామగుండంవద్ద ఇప్పుడు బాయిలర్‌ను నెలకొల్పడం వూరి జరిగితే తెలంగాణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సరఫరా సక్రమంగా కొనసాగగలదని నిన్న శాసనమండలిలో ముఖ్యమంత్రి తరపున పంచాయత్‌రాజ్ మంత్రి డా॥ యం. యస్. లక్ష్మీనరసయ్య హామీ ఇచ్చారు.

తూర్పుప్రాంతాలలో విద్యుచ్ఛక్తి సరఫరా వత్తుమార్లు ఆగిపోవడం, మొదలైన జాటి పట్ల అంతోళన వెలిబుచ్చుతూ కొందరు సభ్యులు ప్రవేశపెట్టిన శాల్ అటెన్షన్ తీర్మానానికి మంత్రి సైహామీ ఇచ్చారు.

భువనగిరి తాలూకాలో 30రోజుల పాటు వ్యవసాయ కనెక్షన్‌లకు విద్యుచ్ఛక్తి ఆగిపోయిందని శ్రీమతి ఎ. కమలాదేవి చేసిన ఆరోపణను, మెదక్ జిల్లాలో నారాయణఖేడ్ తాలూకాలోని గ్రామాలలో ప్రతిరోజు సాయంత్రము 5నుండి 10వరకు విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపివేయబడుతున్నదని శ్రీ రామచంద్రరావు దేశపాండే (స్వ) చేసినఆరోపణలను మంత్రి ఖండించారు: ఆ ప్రాంతాలలో కేవలం విద్యుచ్ఛక్తి మధ్యమధ్యవల్పకాలంపాటుమాత్రమే ఆగిపోతూ వుందని మంత్రి స్పష్టీకరించారు:

నష్టంతో నడుస్తున్న విద్యుచ్ఛక్తి బోర్డు

ప్రభుత్వం స్వాధీనపరుచుకొనే ఉద్దేశంలేదనిమంత్రివెల్లడి

హైదరాబాద్, ఏప్రిల్ 4

రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు నష్టంపై నడుస్తున్నదని నిన్న శాసనమండలిలో ముఖ్యమంత్రి తరపున శ్రీ జార్జ్ బార్డ్‌లకు సమాధానమిస్తూ రెవెన్యూ మంత్రి శ్రీ యస్. రామచంద్రారెడ్డి వెల్లడించారు.

విద్యుచ్ఛక్తిబోర్డును ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే ప్రతిపాదన లేదని. బోర్డునష్టపోతున్న నష్టాన్ని నిరోధించే ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి వివరించారు.

వచ్చే విద్యాసంవత్సరంనుండి తెలుగును బోధనాభాషగా చేస్తూ ప్రభుత్వం ఆజ్ఞలు జారీచేయబోవడం లేదని మరో ప్రశ్నకు సమాధానమిస్తూ మంత్రి స్పష్టీకరించారు,

శ్రీవసనరామన్న (కమ్యూ) ప్రవేశపెట్టిన శాల్ అటెన్షన్ తీర్మానానికి రెవెన్యూమంత్రి పాఠశాల విద్యాశాఖ మంత్రి శ్రీ ఎ. జలగమిరెడ్డి సమాధానమిస్తూ తూర్పుగోదావరి జిల్లాలోని మండపేట గ్రామం, సహాయకరణం, రూ.1,859-80 దుర్వినియోగం చేశాడని, రైతులనుండి మళ్ళీ ఆమొత్తానికి శిస్తువసూలు చేయడ్డం జిల్లా కలెక్టర్ ఆదేశాలిచ్చారని, సహాయకరణంపై ప్రభుత్వం చర్యతీసుకోగలదని చెప్పారు.

గాంధీజయంతి సందర్భంలో కేంద్ర టూరిజం శాఖమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి మార్చి 28న యంగ్ లాయర్స్ క్లబ్‌కు పారితోషికం ఇచ్చినప్పటి చిత్రం.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలసహాయం

కొంతకాలం ఆపాలని టెలివిజన్ ఇంటర్వ్యూలో భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి వివరణ

న్యూయార్క్, ఏప్రిల్ 4

పాకిస్తాన్‌ను చైనా వంకకు మొగ్గకుండా చూడాలనే కాండతో దానికి ఆయుధ సహాయం చేయాలన్న అమెరికా భావనను భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ వ్యతిరేకించారు.

సీబీసీ ప్రాడ్‌కాస్టింగ్ కంపెనికి ఇచ్చిన టెలివిజన్ ఇంటర్వ్యూలో భారత ప్రధాని ఈ విషయం చెప్పారు.

చైనావద్ద ఆయుధాలు స్వీకరించి, ఆదేశం వంకకు పాకిస్తాన్ మొగ్గుటము భారత దేశానికి దిగ్భ్రాంతి కలిగించినదని చెప్పారు.

అమెరికా ఆయుధాలు ఇవ్వకపోతే పాకిస్తాన్ చైనా వంకకు మొగ్గగలదు గదా అన్న మరొక ప్రశ్నకు సమాధానం చెబుతూ, పాకిస్తాన్‌కు అధికంగా ఆయుధాలు అందినకొలదీ అదిమామీద మరింత అధికంగా కాలుదువ్వుతుందనీ, అందుచేత మరికొంతకాలం పాకిస్తానుకు అమెరికా ఆయుధాలను సప్లయి చేయకుండా వుండటం ఉచితమని శ్రీమతి గాంధీ అన్నారు.

ఈ ఇంటర్వ్యూలో వియత్‌నాం, చైనా, పాకిస్తాన్ కాశ్మీరు సమస్యల మీదా, భారత ఆర్థిక పరిస్థితుల మీద ప్రధాని అభిప్రాయాలను తెలుసుకొనుటకు ప్రశ్నలు ఇచ్చారు.

చైనాకుగుర్తించుటవల్లా, దానితో వ్యవహరించటం చేతగానీ, సంప్రదించటంచేతగానీ అంతమంచేమీ కలుగలేదని ప్రధానిచెప్పారు. కమ్యూనిస్టుచైనాను గుర్తించటంవల్ల, దానితో సంప్రదింపులు జరుపుటకు వీలుంటుందని అన్నారు.

వియత్నాం సమస్యను ప్రస్తావించి, ఆ పాతతప స్వాతంత్ర్య రక్షణకు, ఆ ప్రాంతపు దేశాలను ఆర్థికంగా, సాంఘికంగా బలపరచటం అవసరమని మాచించారు.

చైనావిస్తరణకు ఆసియారాజ్యాల కూటమిని ఏర్పరచటానికి తక్షణమే వీలులేదని చెప్పారు. చైనా అధికార విస్తరణకు పైనిర్వర్యలచేశాక ఇతర మార్గాలను కూడా అనుసరిస్తున్నదన్నారు దానిని అరికట్టుటకు, చైనా చుట్టూ ఉన్న దేశాలలో జాతీయోద్యమాన్ని ప్రోత్సహించాలని సూచించారు.

భారత - పాకిస్తాన్ వివాదానికి కాశ్మీరు సమస్య మూలము గాదని, అది వివాదానికి సూచన మాత్రమేనని అన్నారు.

కాశ్మీరు సమస్యవంటి వివాదాల పరిష్కారానికి సుహృద్భావ వాతావరణం అవసరమనీ, అందుచేత రెండు దేశాల మధ్య ఆర్థిక సహకారం, మిత్రత్వం పెంపొందాలని ప్రధాని వివరించారు. పాకిస్తాన్ తన విధులను సక్రమంగానిర్వహించినట్లయితే కాశ్మీరులో భద్రతాసమితి సూచించినట్లుప్లెబిసైట్ విషయము ఆలోచించ వీలుంటుందని అన్నారు.

ఈ ఇంటర్వ్యూ జరిగిన రాత్రి, తమ గౌరవార్థం జరిగిన విందులో ప్రసంగిస్తూ, భారత ప్రధాని, లోగడ జస్టిస్ రాజనమితి ఆమోదించిన తీర్మానాలకు ఆచరణయోగ్యత లేదని, కాశ్మీరులో ప్లెబిసైట్ జరిపే సమస్యే లేదనీ శ్రీమతిగాంధీ స్పష్టంగా ప్రకటించారు.

వియత్నాం యుద్ధములో వున్న అమెరికా ప్రయోజనాలను మీరుఅర్థం చేసుకొన్నారా అన్న ప్రశ్నకు సమాధానం చెబుతూ అమెరికా కష్టదశలో ఉన్నదని అవిషయాన్ని తాము ఇప్పుడే గ్రహించామని భారతప్రధానిచెప్పారు.

భారతదేశంవంటి దేశాలలో శాంతముగా నిర్వర్యలచేయవలసిన ఈ విషయం మీదా ఇతర వనరులమీద అధికారం ఉండటం చేత దాని బలము అధికంగా వున్నదని ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు.

భారత దేశములో దారిద్ర్యము అధికంగా ఉండటముచేత, మితవాద ప్రభుత్వం అధికారములో యెక్కువ కాలం మనలేదన్నారు. తన తండ్రి తాను మితవాద వర్గ ప్రభుత్వం అధికారములో నిలవలేదని తెలుసుకొన్నట్లు తాము భావిస్తున్నామని ప్రధాని చెప్పారు,

శ్రీ గౌతులచ్చన్నను గాయపరచడానికి ప్రయత్నం

పెనుగొండలో కొందరి దుర్భగ్య

హైదరాబాదు, ఏప్రిల్ 4

స్వతంత్రపార్టీ నాయకులు శ్రీ గౌతులచ్చన్నను పలుజాతీయనగర్ తాలూకా (నల్లగొండ జిల్లా) లోని పెనగొండలో కొందరురాక్షసులు దుర్భుగాయపర్చాలని ప్రయత్నించారని ఆంధ్ర ప్రదేశ్ స్వతంత్రపార్టీ కార్యాలయం ఒక ప్రకటన ద్వారా తెలుపుతున్నది.

పార్టీ ఆర్గనైజర్ శ్రీవిజయరాజకుమార్ తోపాటు శ్రీలచ్చన్నను పెనుగొండలో ఊరేగింపుగా తీసుకెడుతుండగా ఎవరో కొందరు వారి పైకి రాళ్ళు విసరగా శ్రీలచ్చన్నకు గుర్తు తప్పింది. శ్రీవిజయరాజకుమార్‌ను మాత్రంతల పై తీవ్రంగా గాయపరచిందని తెలుస్తున్నది.

సంఘటనపట్ల సర్వత్ర ఆగ్రహించవలసిందని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని స్వతంత్రపార్టీ ప్రతినిధివర్గం ఇటీవలలసి కోరింది.

విద్యుచ్ఛక్తిలోపంవల్ల పరిశ్రమల నష్టం

(మా విలేకరి)

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 4

మహబూబునగరం జిల్లాలో కల్వకుర్తి నాగర్‌కర్నూలు మక్తల్ తాలూకాలలో విద్యుచ్ఛక్తి బాలా గ్రామాలకు సరఫరా అయిన కారణం వల్ల గ్రామీణరైతులు వ్యవసాయ రంగములో కరెంటు ఇంజన్లద్వారా పరిశ్రమలకు నీటి సరఫరము గావించి అహోరాత్ర అధికోత్పత్తి కృషి చేయుచున్నారు. ఈమధ్యకొన్ని మాసముల నుండి అప్పుడప్పుడు కరెంటు ఆగిపోవటమువల్ల పరిశ్రమలు నీళ్లులేకఎండిపోవుచున్నట్లు తెలిసినది అమన్ గల్లు గ్రామములో వారముదినములనుండికరెంటు లేక పరిశ్రమలు పూర్తిగా నష్టమైనట్లు తెలిసినది నాగర్‌కర్నూలు తాలూకాలో చాలా గ్రామాలలో కరెంటు లేక పరిశ్రమలు దెబ్బతిన్నట్లు తెలిసినది. ఈ కరెంటు వారములో రెండు రోజులు ఆగిపోవటము సహజమైనట్లు రైతులు చెప్పుచున్నారు.

ఈ కరెంటు లోపమువల్ల వర్తమానపు మాసం పరిశ్రమలు నష్టమైనవి.

విద్యుచ్ఛక్తి సరఫరా విషయములో ప్రభుత్వాధికారులు శ్రద్ధవహించనియడల గ్రామాలలో ప్రజలకు తిండిగింజలకొరత మరి తీవ్రరూపముదాల్చగలదని రైతాంగము భావించుచున్నది

కారాన్ని వదులుకోకపోతే, శాంతియుతంగానో, అవసరమైతే హింసాత్మకంగానో దానిని వదలని పండి తొలగించుటకు అతివ దర్శం ప్రదర్శిస్తుందన్నారు-

చైనావల్ల ఉత్తర సరిహద్దులలో దురాక్రమణ ప్రమాదం ఉన్నదని చెబుతూ, చైనా ఇపుడు పెద్ద ఎత్తున దాడిచేస్తుందో లేదో చెప్పలేమని, కాని సరిహద్దు పొడవునా సైన్యాలను మాత్రం తరలించి రించిఉన్నదని ప్రధాని అన్నారు.

ఆసియా దేశాలలో కొన్ని దేశాలు ప్రమాదావస్థలో ఉన్నపుడు,పాకిస్తాన్ ఉద్రిక్తతను రెచ్చగొట్టటం ప్రమాదకరమన్నారు.

కాశ్మీరు ఒప్పందానికి కట్టుబడి ఉండాలన్న దే భారత ప్రభుత్వ నిశ్చయమన్నారు.

భారత ఆర్థికపరిస్థితులను అమెరికా జాగ్రత్తగా చక్కగా అవగాహన చేసుకొన్నట్లు తాము భావిస్తున్నామని ప్రధాని చెప్పారు,

మందకొడిగా సాగుతున్న హౌసింగ్ బోర్డు నిర్మాణాలు

ముఖ్యమంత్రికి నిగుర్వాలాన్ని కలిగించినట్లు వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 4

ఇడ్లస్థలాల ధరలు పెరుగుతున్నాయి కనుక, పలు అంతస్తులగల భవనాల నిర్మాణం ఉచితమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచించారు

మునిసిపల్ కార్పొరేషన్ అల్పాదాయవర్గాల కొరకు మంచి పేటలో నిర్మించదలచిన భవనాలకి ముఖ్యమంత్రి నిన్న శంకుస్థాపన చేశారు.

మున్సిపల్ కార్పొరేషన్ గృహనిర్మాణాన్ని చురుకుగా సాగిస్తుండగా, హౌసింగుబోర్డు నిర్మాణాలను మందకొడిగాసాగించటం తమకుతాలా నిడుత్సాహాన్ని కలిగించినదని ముఖ్యమంత్రి చెప్పారు,

ఒక్కొక్కటి ఆరుకుటుంబాలకు వాసయోగ్యమైన పరిశ్రమలను నిర్మించదలచామని కార్పొరేషన్ కమిషనర్ శ్రీ అజిత్‌సింగుచెప్పారు.

ముసిరిపేటల తొలగింపు, గృహనిర్మాణ కార్యక్రమాలకు కార్పొరేషన్‌కు 55660లక్షల రూపాయలుఖర్చవుతుందన్నారు వచ్చేసంవత్సరం మరికొన్ని ఆదనపుకార్యక్రమాలు అమలు జరుపుతామని కూడా వివరించారు.

+ ...

పార్టీరహిత ప్రజా స్వామ్య సభలు

విజయవాడలో ఏప్రిల్ 9,10 తేదీలలో

విజయవాడ, ఏప్రిల్ 4

పార్టీరహిత ప్రజాస్వామ్యసభల కన్వీనరు శ్రీ గోరా ఇలా ప్రకటిస్తున్నారు.

నేటి మన సాంఘిక వ్యవస్థలో వ్యాపించిన అవినీతి, కుల-మత సంకుచిత తత్వాలకు కారణం ప్రభుత్వంలోని పాక్షికదృక్పథమే, పార్టీప్రజలలోని ఒకభాగం గురించి మాత్రమే ఆలోచించి, ప్రజలందరికీ సమానంగా మేలుచేసేదులు ఆశాగానికిమాత్రమే పెచ్చులాభం చేకూరుస్తూ ఉంటుంది. అందుచేత ప్రభుత్వాన్నినిజంగా ప్రజాస్వామ్య ప్రభుత్వంగా మార్చుటకు తగు కార్యక్రమాలు కర్ణయించుటకుగాను ఏప్రిల్ 9,10 తేదీలలో విజయవాడలో పార్టీరహిత ప్రజాస్వామ్య సమావేశం జరుగుతుంది. విజయవాడ, హనుమంతరాయగ్రంథాలయం(గాంధీనగరం)లో జరిగే ఈసమావేశం 9వ తేదీ శనివారం మధ్యాహ్నం 3నుంచి ప్రారంభమవుతుంది. బాపట్లకుచెందిన న్యాయవాది శ్రీ యం. వి. రామమూర్తి అధ్యక్షత వహిస్తారు. కేరళకుచెందిన శ్రీ కె. ఎ. మజిబన్నాయం సమావేశాన్ని ప్రారంభిస్తారు.

అన్ని ఎన్నికలలోనూ, ముఖ్యంగా 1967లో రాబోయే సాధారణ ఎన్నికలలోను, పార్టీ అభ్యర్థులకు ప్రత్యామ్నాయంగా ప్రజల అభ్యర్థులను జనపరిచే కార్యక్రమాన్ని ఈసమావేశం చర్చిస్తుంది. పార్టీ దృష్టినుంచి ఆడంబరాలనుంచి ప్రభుత్వానికి విముక్తి కలిగించుటకుగాను సత్యాగ్రహ కార్యక్రమాల గురించి కూడా ఈసమావేశం చర్చిస్తుంది. సమావేశ ఉద్దేశ్యాలతో ఏకీభవించేవారు సమావేశములో పాల్గొనవచ్చును.

....

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

హైదరాబాదు, ఏప్రిల్ 1

మిరపకాయలు	310-00	318-00
ఉల్లిగడ్డ	22-00	25-00
చింతపండు	120-00	130-00
నువ్వులు	150-00	180-00
కుసుమలు	98-00	105-00
ఆముదాలు	1.8-00	120-00
పేరుశనగపప్పు	142-00	155-00
ధనియాలు	250-00	270-00
ఎల్లిపాయలు	100-00	130-00
పసుపుగోల	110-00	28-00
పసుపుకాడి	1 0-00	120-00
ఉలవలు	64-00	66-00
బెల్లము	48-00	50-00
తయిదలు	68-00	70-00
కందులు తెం	82-00	88-00
కందులు ఎం	74-00	77-00
పెసర్లు	92-00	93-00
మినుములు	82-00	84-00
శనగలు	1 7-00	1 9-00
పత్తిగింజలు	72-00	75-00
మినుప పప్పు	102-00	105-00
పెసర పప్పు	123-00	126-00
కందిపప్పు పెం	109-00	111-00
కందిపప్పు చిం	96-00	98-00
శనగపప్పు	85-00	90-00
బియ్యం గోధుమలు	120-00	134-00
జొన్నలు	125-00	140-00
ఎర్రగడ్డ	110-00	120-00

నేత సేకరణ కమిటీ

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిచే పారంభోత్సవం

హైదరాబాదు, ఏప్రిల్ 4

నేత సేకరణ కమిటీకి నిన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పారంభోత్సవంచేశారు. ఈ కమిటీ కర్ణలను సేకరించి, అందులకు నేత దానంచేస్తుంది.

చనిపోయిన తర్వాత తమ నేత్రాలను దానంచేయుటకు ఇప్పటికి 880 మంది ఒప్పుకున్నారు. ఒకరి నేత్రాన్ని మరొకరికి అమర్చుటలోని వైపుణ్యాన్ని ప్రదర్శిస్తున్న సరోజినిదేవి నేత్రవైద్యశాల వైద్యులను ముఖ్యమంత్రి ప్రశంసించారు.

నేత దానానికి సమ్మతించిన వారిలో గుజరాత్ మాజీ గవర్నరు మెహదీనవాజ్‌జంగ్, వజీర్ సుల్తాన్ బొగాకు కంపెనీ చైర్మన్ శ్రీ పేస్ సర్వోదయ నాయకులు శ్రీ ప్రభాకర్ జీ. సరోజిని నేత వైద్యశాల సూపరింటెండెంట్ డా॥ శివారెడ్డి, రాష్ట్ర ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి వారి సతీమణి ఉన్నారు.

నేడేచూడండి

యన్. ఏ. టి. వారి

సీతారామకల్యాణం

(తెలుగు)

డా॥ యన్. టి. రామారావు, బి. సరోజాదేవి, గుమ్మడి, నాగయ్య, కాంతారావు, గీతాంజలి.

నిర్మాత: యన్. త్రివిక్రమరావు

మనోహర్

సికింద్రాబాద్

2 ఆటలు: 5-45, 9-30

-ఈస్టుఇండియా రిలీజ్

అంజలి

జనరల్ బజార్, సికింద్రాబాద్

ఫోన్: 74815

ప్రతిరోజు ఉ॥ 10-30 గం॥

"కర్ణ"

(తెలుగు) (ఈస్టుమన్‌కలర్)

డా॥ ఎన్. టి. రామారావు, దేవిక, సావిత్రి

రేట్లు: 50 పై. రు. 1/-, రు. 1-40 మరియు 1-80.

నేడేచూడండి

యన్. ఏ. టి. వారి

సీతారామకల్యాణం

(తెలుగు)

డా॥ యన్. టి. రామారావు, బి. సరోజాదేవి, గుమ్మడి, నాగయ్య, కాంతారావు, గీతాంజలి.

నిర్మాత: యన్. త్రివిక్రమరావు

మనోహర్

సికింద్రాబాద్

2 ఆటలు: 5-45, 9-30

-ఈస్టుఇండియా రిలీజ్

విజయవంతమైన 14వ సంయుక్తవారం

రీగల్ హైదరాబాద్ — సెలెక్టు లోలారం

ఆటల సమయాలు

6-00, 9-30 — 2-15, 6-00, 9-30

—ఈస్టు ఇండియా

నేటిరాత్రి — నేటిరాత్రి

జాతీయ అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో బహుమతి పొందిన చిత్రం.

రాజ్యంపిక్చర్స్...

విరాటపర్వం

మహాభారతంలోని విరాటపర్వం

డా॥ ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, శ్రీమతి లక్ష్మీరాజ్యం.

వసంత్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-నవయుగ

8వ సంయుక్త వారం

అన్నపూర్ణావారి

ఆత్మగౌరవం

నవయుగ

దీపక్ హైదరాబాద్ * అజంతా సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-00, 5-45, 9-30

మరియు శ్రీ నివాస్ - [illegible]

ప్రకటన

సికింద్రాబాద్, సిటీ సివిల్‌కోర్టు మొదటి అసిస్టెంట్ జడ్జి కోర్టులో

ఓ. యస్. నెం. 272 ఆఫ్ 1965

మెహర్స్: దండు అనయ్య కాలసర్వయ్య .... వాదులు.

మరియు

1. చార్ల ప్రభాయ్య
2. చార్ల సోమలింగం } .... ప్రతివాదులు.

రు. 1,918-49 లు రాబట్టుకొనుటకు కేసు

చార్ల ప్రభాయ్య,
వయస్సు: 55 సం. వృత్తి వ్యాపారం
నివాసం: శురమాపల్లి గ్రామం (అంగడి శురమాపల్లి పోస్టు)
జేపర్లకొండ తాలూకా, నల్గొండ జిల్లా (ఆం-ప్ర)

పైకేసు విషయంలో నీకు కోర్టుద్వారా అనేక పర్యాయములు సమన్లు జారీచేయబడియున్నవి. అయితే అట్టివి నీవు తీసుకోనందున బావసువచ్చి యున్నవి. కావున పైన పేర్కొన్న కేసు నీవు హాజరగుటకుగాను 7-4-1966 ఉ॥ 10-0 గంటలకు వాయిదా వేయబడినది. పైన పేర్కొన్న తేదీన మీరు స్వయంగా కాని లేక అడ్వొకేట్ ద్వారాకాని హాజరుకాని యెడల కేసు విచారించి ఎక్స్‌పార్టీ తీర్మానం చేయబడును.

కోర్టు ఆజ్ఞమేరకు

ఆర్. మధుసూదనరావు

హైదరాబాద్
తేది: 4-4-1966

వాది తరపు అడ్వొకేట్

సెంట్రల్ రైల్వే విద్యుత్ శాఖ

టెండర్ నోటీస్

దిగువ సుచారించిన పనికి డివిజనల్ సూపరింటెండెంట్ (విద్యుత్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ వారిచే సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 27-4-66 మధ్యాహ్నం 1-00 గం. వరకు స్వీకరించి అదేరోజు సా॥ 8-00 గం॥ కు తెరువబడును.

వరుస సంఖ్య	వివరములు	టెండర్ నెం.	ధరావతు పైకం
(1)	సికింద్రాబాద్ జనరల్ ఆఫీసు కాంపౌండ్‌లో ఇ.ఎస్.సి.ఎస్ ఇ.ఎస్.ఎస్.ఎ.ఓస్. ఆఫీసు భవనములకు విద్యుదీకరణ ఏర్పాట్లు	SC/L/T/7/ZSB66	రు. 221/-

సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే, డివిజనల్ సూపరింటెండెంట్ (విద్యుత్) కార్యాలయం నుండి నగదు లేక మణియార్డరు ద్వారా (పోస్టల్ ఛార్జీలతో పనిలేక) రు. 5/- చెల్లించి 26-4-66 మధ్యాహ్నం 1-0 గం. వరకు టెండర్ డాక్యుమెంట్లు పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము చిట్ టెండర్ నోటీస్

దిగువ కట్టడపు పనులుచేయుటకై రిజిస్టరైన కంట్రాక్టర్లు మరియు పనిధృవపత్రం కలిగిన సంస్థలవద్దనుండి సీలుచేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ప్రతిదానికి నియమితమైన తేదీలలో సాయంత్రము 3-00 గంటల వరకు హైదరాబాద్ ప్రధానకార్యస్థానమునాగల మెదక్ సర్కిల్ ఆర్. అండ్ బి. సూపరింటెండింగ్ ఇంజనీర్ గారిచే స్వీకరింపబడును. అదేరోజు సాయంత్రము 3-30 గంటలకు టెండర్లు తెరువబడును. టెండర్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వరుస సంఖ్య	పనుల పేర్లు	టెండరు కొరకు అప్లికేషన్ స్వీకరించు తేది	కంట్రాక్టు పద్ధతి	బయానా ధనం మొత్తము	అగ్రిమెంటు కాండు వాయిదా సమయములో చెల్లించవలసిన (సెక్యూరిటీగా) మొత్తము	పనిపూర్తి చేయు కాలపరిమితి	టెండర్ పత్రములధరఅమ్మకపు పన్నుతో సహా	టెండర్లు స్వీకరించు తేది	టెండర్ల అమ్మకపు తేది
1	2	3	4	5	6	7	8	9	10
1.	కరీంనగర్ - వెంకటాపూరురోడుకు మైలు 87% నుండి 42% వరకు రిసర్ఫేసింగ్ మరియు సర్ఫేస్ డ్రెసింగ్ - కరీంనగర్ జిల్లా.	20-4-66	L. S.	2900/-	7½ శాతము బిల్లులలోనుండి యస్. యస్ డి. మరియు ఎ. యస్ డి. కాపాడు తగ్గించు కొనబడును.	12 నెలలు	8-16	25-4-66	21-4-66 నుండి 23-4-66

ప్లానులు స్పెసిఫికేషన్‌లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకము చేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకము పన్నుతో సహా ఏదేని బ్రాంచిలోగాని బ్యాంక్‌లోగాని ఈ దిగువ మద్దులో అమర్చిన చాలాను చాళులుచేసి పై వ్రాయబడిన తేదీలలో ఆఫీసు పనిచేయు సమయములో (ఉ. 11) ఉదయము 10-30 గం॥ నుండి సాయంత్రము 5-00 గం॥ వరకు పొందవచ్చును.

'U' Remittances - cash remittances & III other remittances. Items adjustable by P. W. D. offices-C-in favour of Executive Engineer R. & B, Karimnager.

కె. శ్రీకృష్ణమోహనరావు

సూపరింటెండింగ్ ఇంజనీరు, (ఆర్. అండ్ బి) మెదక్ సర్కిల్ హైదరాబాద్

రేపు సంయుక్త వారం

రాజ్యం ప్రొడక్షన్స్ శకుంతల

(తెలుగు)

నిర్మాతలు: శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం — దర్శకుడు: కె. కామేశ్వరరావు

సంగీతం: ఘంటసాల — సంభాషణలు: సముద్రాల

నా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, పద్మశ్రీ భాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గీతాంజలి, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్ హైదరాబాద్ — సాగర్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 1-45, 5-30, 9-15

మరియు రాజరాజేశ్వరి—వరంగల్ రమేష్—నిజామాబాద్

8-4-66 శుక్రవారం 11-00 గంటలకు మార్నింగ్ షోతో గొప్ప ప్రారంభం

త్యద్భుత చిత్రీకరణతో, అనుపమాన నృత్య విలాస ఘట్టాలతో మనోహర సంగీత పోస్యాలతో చిరకాలం జ్ఞప్తి తెలియుచుండే సుందర గాథ.

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు



దర్శకత్వం: సి. పుల్లయ్య — సంగీతం: ఘంటసాల — నిర్మాత: తోట సుబ్బారావు

నా: యస్. టి. రామారావు, పద్మశ్రీ వి. భాగయ్య, కె. ఆర్. విజయ, యల్. విజయలక్ష్మి, ఛాయాదేవి, ముక్కామల, పద్మనాభం, రోజారమణి, రాజశ్రీ, అల్లు రామలింగయ్య.

నాగర్—హైదరాబాద్ కమల్—హైదరాబాద్

ఏప్రిల్ 8 నుండి 11 వరకు ప్రతిరోజూ 4 ఆటలు: ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

అంజలి—సికింద్రాబాద్

ఏప్రిల్ 8 నుండి 10 వరకు ప్రతిరోజూ 4 ఆటలు: ఉ॥ 10-30, 2-15, 6-00, 9-30

డిలక్స్ తరగతి ఆటల వేళలలో అడ్వాన్స్ బుకింగ్, మరియు లక్ష్మీటాకీస్—(వరంగల్)

—పూర్ణా పిక్చర్స్ రిలీజ్

9వ సంయుక్త వారం

అందరిని అనందింపజేసే అనుపమానగాథా చిత్రం.

అల్పజీవులు: "కాజల్"

(కలర్)

నా: రాజకుమార్, మీనాకుమారి, భగ్వాన్‌దాదా, పద్మిని, రాజేంద్రకుమార్, దుర్గాఖోటె, జాగిర్దార్, తిజారి, ముంతాజ్, హెలన్ మరియు మహమూద్.

నిర్మాత: పన్నాలాల్ మహేశ్వరి — దర్శకత్వం: రామ్ మహేశ్వరి

సంగీతం: రవి — పాటలు: సాహిర్

మినర్వా—హైదరాబాద్ ప్రకాశ్—హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30

నటరాజ్—సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30

మరియు రీగల్—తాడూర్ రీగల్—పారంగాబాద్

—హేమ ఫిల్మ్స్ ఎక్స్ఛేంజి (బెంగుళూర్) ధవలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్

dited printed and published by M. Narotham eddy M. A. for the Golkonda publications, ltd At Golkonda printing press: Hyderabad (A.P.).

లోకాభిప్రాయం

విద్యుచ్ఛక్తి బిల్లులు

అయ్యా!

విద్యుచ్ఛక్తి బోర్డుకు నష్టం వస్తున్నట్లు ఈమధ్య రాష్ట్ర శాసన సభలో చర్చల సందర్భాన మంత్రులు చెబుతుంటే తెలిసింది. అందుకని నష్టాన్ని పూడ్చడానికా అన్నట్లు ఫిబ్రవరి నెల బిల్లుల్లో అనవరత విద్యుచ్ఛక్తి వాడకము బాబతు పరిమితి దాటిన యూనిట్లకు అదనపు ఛార్జీలు కలిపి బిల్లులు పంపించినారు విద్యుచ్ఛక్తి వాడకంపై పరిమితివిధింపును గురించిన నోటీసులు మాత్రం ఫిబ్రవరి నెలాఖరుకుగా జారీ చేయబడలేదు. కాబట్టి మార్చి నెలనుండి ఆ పరిమితిని పాటించడం పరిమితిని మించిన యూనిట్ల వాడకానికి అదనపు ఛార్జీలు వసూలుచేయడం సబబు అంతేకాని పరిమితి ఎంతో తెలియని కాలంలో వాడిన యూనిట్లకు కూడా అంటే జనవరి, ఫిబ్రవరి నెలల్లో వాడిన యూనిట్లకు కూడా పరిమితి దాటి ఉన్నప్పుడు అదనపు ఛార్జీలు వేసి ఫిబ్రవరి నెల వాడకానికి వెయిన బిల్లులలో చేర్చి వసూలు చేయడం చాలా అన్యాయము కావున విద్యుచ్ఛక్తి బోర్డువారు యూనిట్లను పరిమితం చేస్తూ నోటీసులు జారీచేసిన తర్వాత వాడకానికే పరిమితి దాటితే అదనపు ఛార్జీలు వేయడము జరుపాలని అంతకు పూర్వపు మాసాల్లో వాడిన వాడకానికి అదనపు ఛార్జీలు వసూలు చేయడము నిలిపివేయించాలని కోరుతున్నాను. బోర్డువారు ఈ విషయమై సత్వర శ్రద్ధ వహిస్తారని ఆశిస్తున్నాను.

ఇట్లు
ఒక నగర విద్యుచ్ఛక్తి వాడకందారు.

ప్రాథమిక విద్యార్థుల మధ్యాహ్న భోజనం

అయ్యా!

రాష్ట్ర ప్రభుత్వము గత రెండు మూడు సంవత్సరాల నుండి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనము, పాలు ఇస్తున్నారు. గత కొన్ని నెలల క్రితం ఉప్మా, రవ్వ కేసరితో తయారుచేయబడినది ఇస్తుండెడివారు.

కాని హఠాత్తుగా కొన్ని వారాల నుండి గోధుమ పొట్టు మాత్రంతో తయారుచేసి ఇస్తున్నారు. కొందరు విద్యార్థులు దానిని తినుటకు ఇష్టపడుటలేదు. వారంలో సరఫరా చేయనున్న 6 రోజులలో వాళ్లురోజూ సరిగ్గా సరఫరా చేయుటలేదని పలువురు పాఠశాల బాలుర నుండి ఫిర్యాదులు వస్తున్నవి. కావున బాధ్యత గల విద్యాశాఖాధికారులు ఇకనుండి ప్రాథమిక విద్యార్థుల మధ్యాహ్న భోజనం సరిగ్గా సరఫరా చేయగలరని కోరుతున్నాను. ఇట్లు

బోయిగూడకమాన్ ఒక విద్యార్థి సోదరుడు.

ప్రభుత్వ గుడ్డి దర్బారు చట్టాలు: పోలీసు లంచగొండితనాలు

అయ్యా!

అంట నగరాలకు చుట్టుపట్ల పల్లెటూళ్ళ నుండి నిత్యం వ్యాపార పనుల మీదగాని అడపా దడపా గృహ అవసరాలకు సరుకులను తీసుకొని పోవుటకు రైతులు ఒంటెద్దుబండ్ల నుగాని రెండెడ్ల బండ్లనుగాని తోలుకొనివచ్చిన వారిని పోలీసువారు నిర్బంధించి డెయిలర్ లైసెన్సులేదని ఒంటెద్దుబండికి మూడు రూపాయలు, రెండెడ్ల బండికి అయిదు రూపాయల చొప్పున లంచాలు గుంజుతున్నారు. తెలియెరుగని రేసులు జవాబుంచి కోర్టులలో అరిమానాలు విధిస్తున్నారు. గ్రామసర్పంచ్‌వారు యిచ్చిన లైసెన్సు విళ్ళలు చూపినా బండిలోని రైతుకు కూడా డ్రైవర్ లైసెన్సు ఉండాలని అంటనగరాలలో ప్రవేశించిన కేసుల మున్సిపల్ లైసెన్సు తీసుకోవాలని ఫీజు నిబంధనలున్నాయని గనుక ప్రభుత్వం జారీచేసిన రూల్సును కాము పాటించక తప్పదనిచెప్పి వారి ఇష్టమొచ్చిన రీతిగా పోలీసు, మునిసిపల్ శాఖలవారు దబ్బుగుంజుకున్నారు అనగా పన్నులభారంతో కృంగిపోతున్న రైతు దగ్గర గ్రామ సర్పంచ్ వారు ఇంటికి రూ. 5 ల నుండి రూ. 5 ల వరకు పన్ను వసూలు చేసి లైసెన్సు పొందితే ఎప్పుడో అవసరములకు పట్టణముపోతే ఇంటి తోలుకునే రైతుకు "డ్రైవర్ లైసెన్సు" కావాలనడం మరల మున్సిపాలిటీవారు పన్ను విధించడం చూస్తే చాలా ఆశ్చర్యంగా ఉంటోంది. ప్రభుత్వంచేసే ఈ అర్థంలేని చట్టాలు రైతులను మరింత కృంగదీయుటేగాక లంచగొండి ఉద్యోగులదాకా మరింత కృంగిపోతున్నారు.

అమాత్యులు, శాసనసభ్యులు ఈ ఆడమపన్నుల విధానాన్ని రద్దు పరచి ఒక గ్రామసర్పంచ్ లైసెన్సు పొందిన ఇంటి వద్ద మరల మునిసిపాలిటీవారు పన్ను వసూలుచేయరాదనియు, ఇంటి తోలేవారికి డ్రైవర్ లైసెన్సు ఉంటే చాలనే విధానాన్ని రూపుమాపి అంటనగరాల పోలీసు; మున్సిపల్, పి దఫ్లుండి, ఉద్యోగులకు తెలియపరచ వలసినదిగా కోరుచున్నాను

ఇట్లు
పి. సత్యనారాయణరెడ్డి
నారాయణగూడా

రైతులపై రౌడీల దౌర్జన్యం

(మా విలేఖరి)

భువనగిరి, ఏప్రిల్ 4

భువనగిరి తాలూకా రామపురం పుదిరె లక్ష్మీదేవిగూడెములో సోముల అన్నయ్య అను రైతు చాల కష్టపడి, పట్టుదలతో తన కష్టార్జితమునుపొదువు చేస్తూ దానితో కొంత భూమిని సంపాదించి, అభివృద్ధి తెందుకున్న సమయములో, పాలివారలు పోర్వతేక అర్రిదుబాలి తగాదా తెచ్చిపెట్టి దానిపై తెగి పోని తగాదాలు చేపడిసి 26-3-66 వాడు రాత్రి 12 గంటల సమయంలో బాలయ్య, సత్తయ్య, పి. సత్తయ్య రాములు - కర్రె రామయ్య- వారాయణరెడ్డి, నర్సయ్య, అంజయ్య మరి కొందరి వాయకాశాన మొత్తం 10 మంది గుండాలతో కర్రలు, కత్తులతో అన్నదుబాలి మీదికి ప్లాను ప్రకారంగా వాడి చేసి, అక్కడ వున్న ముగ్గురిని విపరీతముగా దెబ్బలుకొట్టి సోముల అన్నయ్యకు వున్న పొలకసుగుడ్డును చితకపొడచి, కాలును విరగకొట్టి కాలివద్ద వున్న వారలను గాయపరిశారు; వారలుకొట్టిన దెబ్బలకు గుడ్డలు రక్తమయమై విచిత్ర రూపాలేర్పడ్డాయి. ఈ సంఘటన తెల్సిన వెంటనే భీమనగరం పోలీసు వారలు పోయి దెబ్బలతో బాధపడుచున్న ముగ్గురిని భువనగిరి ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స చేయుటకు పంపింది, జరిగిన సంఘటనసమయములో పోలీసు శేను విచారణ జరుపుచున్నట్లు తెలుస్తున్నది నల్లగొండ జిల్లాలో పోలీసు అధికారుల అశ్రద్ధవల్ల గ్రామాలలో తగాదాలు యెక్కువ అవడమే గాక హత్యల సంఖ్య పెరిగిపోతూ వున్నది కాబట్టి విచ్ఛలవిడిగా విజృంభించు పార్టీలమండతో విసారుణిలగుమన్నారు దీనికి అధికారులుమౌనముగా వుండటం చాల విచారకరముగా వుండివున్నది గ్రామాలలో చెలరేగుతున్న తగాదాల విషయములో పోలీసు అధికారులు నిర్లక్ష్యభావము విడనాడి శాంతిని కాపాడుటలో దౌర్జన్యమునకు పాలుపడిన రౌడీలపై తగుచర్య తీసుకొనవలయునని ప్రజానీకము కోరుచున్నారు.

బస్తర్ వ్యవహారాలపై ఏప్రిల్ 7న చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

లోకసభలో బస్తర్ వ్యవహారాలపై ఏప్రిల్ 7న చర్చ జరుగుతుందని ఈవేళ సభా నాయకుడు శ్రీ సత్యనారాయణసిన్హా ప్రకటించారు.

పటన్‌చెరువు గ్రామ అవరోధత

అయ్యా!

సంగారెడ్డి తాలూకాలో ఒక మంచి గ్రామమని పేరు వదనియుండియు అవరోధత స్థితిలో నున్నందు వల్ల చూచుటకు అసహ్యముగా నుండుటచే నేను పభుత్వంవారిని కోరుటయేమనగా ఈ దురవస్థను తొలగించుటకుచర్య గ్రామ సర్పంచ్ మరియు సభ్యులపై గైకొనగలరని ప్రార్థన

అసంపూర్ణముగా నిర్మించిన శాలువలను సంపూర్ణముగా నిర్మించునట్లు మరియు ప్రతిరోజుశుభ్రపరచుటకు ప్రభుత్వమువారు ఏర్పాట్లు చేయించి గ్రామప్రజల అనారోగ్యత కాపాడగలరని ప్రార్థన. అసంపూర్ణముగా నిర్మించబడియున్న శాలువల ద్వారా నీరు నిలిచి దోమలధికమై దుర్వాసన అధికమై ప్రజల అనారోగ్యతకు కారణమగుచున్నది మరియు అశాంతికి కూడా కారణమగుచున్నది. ఈ బారి నుండి కాపాడుటకు ప్రభుత్వంవారు తక్షణమే కనికరించగ గైకొనగలరని ప్రార్థన.

ఇట్లు
డి. యస్. రమేశ్
పటన్‌చెరువు

"రవీంద్ర భారతి" ఏప్రిల్ 5 కండిషన్

అయ్యా!

నాటకరంగమునకు కేంద్రము అనదగిన రవీంద్ర భారతిలో ఇంతవరకు ఎయిర్ కండిషన్ లేకపోవడం విచారకరము. సుమారు ఒక సంవత్సరము క్రితము ఆర్థిక మంత్రి శ్రీ నాగిరెడ్డిగారు శిలాఫలకాలను ప్రారంభిస్తూ రవీంద్రభారతికి త్వరలో ఎయిర్ కండిషన్ అమర్చబోతున్నామని తెలిపారు. కాని ఇంతవరకు ఎయిర్ కండిషన్ అమర్చలేదు. ఇప్పటికయిన త్వరలో రవీంద్రభారతిలో ఎయిర్ కండిషన్ అమర్చవలెనని మరోసారి ఆర్థిక మంత్రికి జ్ఞప్తి తెస్తున్నాను.

ఇట్లు
ఎ. విశ్వేశ్వర్ రెడ్డి
హైదరాబాదు-1.

లోతేవారికి డ్రైవర్ లైసెన్సు ఉంటే చాలనే విధానాన్ని రూపుమాపి అంటనగరాల పోలీసు; మున్సిపల్, పి దఫ్లుండి, ఉద్యోగులకు తెలియపరచ వలసినదిగా కోరుచున్నాను

ఇట్లు
వి. సత్యనారాయణరెడ్డి
నారాయణగూడా

చిత్తూరులో శ్రీ కె. సభా సన్మానం

చిత్తూరు, ఏప్రిల్ 4

డాక్టర్ నందూరి రామకృష్ణమాచార్యులు గారి అధ్యక్షతన జరిగిన ఉన్నత పాఠశాల ఆవరణమున శాసనసభ్యుల సంస్థాపకులు శ్రీ కె. సభాగారికి నిన్న సాయంకాలము జరిగిన సన్మాన సభలో జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వై. కృష్ణమూర్తిగారు స్వాగతం చెబుతూ- ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జిల్లాలోని ప్రభుత్వ కవులను సన్మానించడానికి పూనుకొన్నది. ఈ సంవత్సరం విశ్వకవులకు తిలక, సాహిత్య రత్నాకర శ్రీ పూతలపట్టు శ్రీ రాములురెడ్డిగారిని తిరుపతి శ్రీ జాషా చానులు గారిని సన్మానించినది. ఇది మూడవ సన్మానము. దేశకుంచలి సాహిత్యవిశారదునకు ఉపద్రవతి ఎక్కువ దోహదమివ్వగలదు. సభాగారి సాహిత్యకృషి మీకు సుపరిచితము. వారిని సన్మానించడము ఆనందప్రదమని అన్నారు.

డా॥ నందూరి రామకృష్ణమాచార్యులు ప్రసంగిస్తూ కవులను ప్రభుత్వం సన్మానించడంవల్ల కను అనందాన్ని వ్యక్తం చేశారు. సభాగారి సాహిత్య మందలి ప్రతిభను గూర్చి ప్రస్తావిస్తూ వారి దయాసిధి కావ్యమందలి భావ, శైలి, పద్యశిల్పము ప్రశంసనీయమని భావము లన్నిటితోనూ నేను ఏకీభవించకపోయినా కావ్యశిల్పం బాగున్నదని చెప్పకతప్పదని అన్నారు.

వారి పాండిత్యమును ఉటంకిస్తూ కవులూ గింజే పదజాలముతో ఆహ్వానమైన శైలిని సంతరించుకొన్నది ఒక్కొక్క ఘట్టంలో మనలో దేశమును కలిగి చేగానం అందులో తాండవిస్తున్నది. వారికి జరిగే సన్మానం ఇక్కడి కవులందరికీ జరుగుతున్నట్లు అనిపిస్తున్నామని వారు హర్షం తెలిపారు

విద్యాధికారి శ్రీ సభాగారి జీవిత విశేషాలు వివరించారు.

శ్రీ ఆర్. రామచంద్రారెడ్డి శ్రీ సభాగారి గురించి చెబుతూ కన్న బిడ్డను గురించి అభిప్రాయం అడిగితే ఫలానా లేదని అనగలనంతేనని అన్నారు.

ప్రజాసాహితి సంపాదకులు శ్రీ కె. సిద్ధయ్యనాయుడుగారు జిల్లాలోని కవులను ప్రోత్సహించవలసిన బాధ్యతను వివరిస్తూ ప్రస్తుత సభాగారు ధారాళంగా వాహ్యంగా వాస్తున్న శివశాంతదమును ప్రస్తుతించారు.

శ్రీ కె. యం. ఎర్రయ్యగారు ఉపన్యసిస్తూ జిల్లాలోని దేవాలయముల విద్యాసంస్థల అభివృద్ధికి తమ రచనల ద్వారా యెక్కువ కృషి చేశారని ఇట్టివారిని ప్రోత్సహించడము చాల సముచితమని అన్నారు. జాతి జిల్లా పత్రికా సంపాదకులు శ్రీ పరమాత్ముని గోపినందు సన్మాన పత్రమును సమర్పించారు.

శ్రీ రామ విలాస సభాధ్యక్షులు శ్రీ ఆర్- జి- రామకృష్ణరావుగారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తరపున పంద రూపాయల నగదును సమర్పించారు.

సభాగారు కృతజ్ఞతాభిప్రాయ సందర్భమును సమర్పిస్తూ వివిధరీతులలో వికసిస్తున్న సాహిత్యమందలి విశేషాలను వివరించారు-

"చిరిగిన వస్త్రంబులతో కవిసిరెడు పేదవానికన్నిటికి నికనుదినకవనం బయినది-" కవితయే జీవనంబయిన కారణమున కవితయెవిళ్ళమై-కవియు కలమును కవితయుగానమగుచు ఆత్మలో జీవనమై పాడుచున్నది- కళ్ళు వున్నయిన దోపెడు జావపోయు వికరణాలున్నయట్టి భారతమునపుట్టి పెరిగితి గాన వాపట్టుగొమ్మ రయికుడని తనమనికిని తెలుపుతూ, నిరుపేదలగుంటెలలో నికి స్తుతయిన రక్తం పేదుకొన్నతిలకంబయ్యారు- ఎవరెస్టు శిఖరి నెక్కి విద్యనెదగళమునెత్తి లోచము తీసెడువారుమంచి రువిద్యావంతులు అనిఅంటూ చవుకబారుసాహిత్యంకిలో గాల్చిము రూపాయ దివాకొడక్టిక్ సవలకొళ్ళ పాతికేనని నేటివ్యర్థసాహిత్యాన్ని ఎట్లో అర్థ లిఖాన్ని నిశితముగా విమర్శించారు శతకవాఙ్మయమును గూర్చి ప్రస్తావిస్తూ ప్రజలదయినందిన సమస్యలను ప్రభుత్వముదృష్టికితేవడానికి ఆకోరకి పద్యములు సహితం ఉపయోగపడగల వన్నారు-

జంగారు జమీందారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వి. నాగరాజాగారు సభలో పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు పట్టణమందలి ప్రముఖ వ్యాయవాదులు, పండితులు కవులు, రచయితలు ఉపాధ్యాయులు సమరణ కర్తలు సంపాదకులు సభలో పాల్గొన్నారు.

నాలుగో ప్రణాళికా కాలములో పెట్రోమిలియన్ పౌన్‌ల తేయాకు ఉత్పత్తి లక్ష్యం

డెహ్రాడూన్ ఏప్రిల్ 4

నాల్గో ప్రణాళికా కాలంలో భారతదేశంలో 200 మిలియన్ పౌన్ల తేయాకు ఉత్పత్తి చేయాలని లక్ష్యం నిర్ధారించబడినట్లు వేడువిశేషరులగోష్ఠిలో ఇండియన్ టీబోర్డు అధ్యక్షుడు శ్రీ భగవాన్‌సింగ్ తెలిపారు. టీ సాగుకు పెంచి విదేశీ ఎగుమతుల్ని విస్తరింపజేయాలనే కూడా పెట్టబడుతున్నది. అండమాన్ నికోబార్ ద్వీపులు, షిపా, యు-పి లోని ఉత్తర-ఖండ్ డివిజన్‌లో తేయాకు పెంచే సాధ్యాలు పరిశీలించ బడుతున్నవి.

నేటి గాథ

మీరు గర్వించతగిన మహోత్తర గాథాచిత్రం

మనోజ్ కుమార్ సమర్పించు:

షహీద్

SHAHEED

నా॥ మనోజ్‌కుమార్, కామినీకౌశల్, కిరూపరాయ్ ప్రాణ్.

రాయల్ హైదరాబాద్ — అంజలి సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు తిరంగాజ్—గుల్బర్గా

—శ్రీ సిని కార్పొరేషన్ రిలీజ్

ఆంధ్ర ప్రాచ్య కళాశాల అష్టమ వార్షికోత్సవము

హైదరాబాదు, ఏప్రిల్ 4

ఆంధ్రప్రాచ్య కళాశాల(నల్లకుంట) అష్టమ వార్షికోత్సవము మార్చి 31 ఏప్రిల్ 1 న జరిగినది. మార్చి 31 న కావున సభ్యులు శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు అధ్యక్షత వహించారు. కళాశాల విద్యార్థినులు శ్రీ మతి యశోద, కుమారి హారి విజయల ప్రార్థనతో కార్యక్రమము ప్రారంభింపబడినది- కళాశాలాధ్యక్షులగు ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనము అతిథులకు స్వాగతము పలుకుచు కళాశాల పరిస్థితులను వివరించారు ప్రభుత్వము ఈ కళాశాలకు దోహదకారిగానుండి అభివృద్ధిలోనికి తీసికొని రావలసునని కోరారు అభిప్రాయపడ్డారు కళాశాల కార్యదర్శి శ్రీ ఖండవల్లి కాళేశ్వరం (సత్తు) తమ నివేదికను చదివించారు. ప్రభుత్వము వారు ఈ కళాశాలను సొంత ప్రతిపత్తి గలదానిగా చేసి దీని అభివృద్ధికి తోడ్పడగలరని తమ ఆశాంక్షను తెలిపుచున్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం తమ అధ్యక్షోపన్యాసమిస్తూ మన దేశ ప్రభుత్వ విధానమును వివరించుచు సందర్భమున "కైకదగ్గర దశరథుడనెంత యధికారముగలదో ఆ విధముగానే భారతదేశాధ్యక్షుడనికి ప్రధాన మంత్రి దగ్గర అధికారము" అని పోలుస్తూ వివరించారు. తెలుగు భాషపై తనకుగల మక్కువ వివరించుచు "భారతదేశ భాషలలో తెలుగు సర్వోత్కృష్టమని నుడివారు.

శ్రీ శ్రీ వాత్సవ "తెలుగు సొగసు" మగూర్చి ప్రసంగించుచు గ్రాంథిక వ్యావహారిక భాషా వాదములు-అందు వ్యావహారిక భాషకుగల స్థానము మొదలగు వానిని గూర్చి వివరించారు.

తరువాత కళాశాల విద్యార్థులకు అధ్యక్షులిచే "బహుమతి ప్రదానము" జరిపినారు. ప్రధానాచార్యులు శ్రీ గరికపాటి లక్ష్మీకాంతయ్య కృతజ్ఞతలు తెలిపారు.

ఏప్రిల్ 1 న జరిగిన "గురుపూజ" కార్యక్రమమునకు విద్యారత్న శ్రీ నిడుదవోలు వేంకటరావు అధ్యక్షత వహించారు. విద్యార్థి సంఘాధ్యక్షులు శ్రీ రంగాచార్య ఆహ్వానితులకు స్వాగతము చెప్పారు. శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు తమ అధ్యక్షోపన్యాసములో "నన్నయ నుండి నేటివరకు" గల వివిధ సాహిత్య ప్రక్రియలను గురించి సంక్షిప్తముగా వివరించారు. శ్రీ మతి బాయని కృష్ణకుమారి జానపద వాఙ్మయమును గూర్చి ఉపన్యసించుచు ఇందుగల విరగాథలు, సమీక్షు తల్లుల పాత్రత్వము - పరివారాగమనము మొదలగునవానిని గూర్చి తెలిపినది. ప్రాచీన కవి ప్రయుక్తమైన "దేశి"అను పదమును వివరించి జానపద గేయములకు వానికి కల సామీప్య సంబంధమును వివరించారు. విద్యార్థులలో కళాశాలాధ్యాపకులకు 'గురుపూజ' జరిపినవి. తమ ఆచార్యులను విద్యార్థులు సూచన పత్రాలంకారములతో సత్కరించారు. సభాధ్యక్షులకు, ఉపన్యాసకులకు విద్యార్థి బృందముతరపున సన్మానము జరుపబడినది. విద్యార్థుల అభివృద్ధిని ఆశాంక్షించు శ్రీ గరికపాటి లక్ష్మీకాంతయ్య ఆచార్య శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం శ్రీ వేలుమర్ల రంగాచార్యులు తమ అభిప్రాయములను తెలుపుతూ, తరువాత విద్యార్థుల సాహిత్య గోష్ఠి జరగ్రక్రమమునందు ఈ క్రింది విద్యార్థులు పాల్గొని తమ స్వీయ కవితా గానముతేశారు

శ్రీయుతులు కాశీశ్వరరావు, గణపతి, సయ్యద్ పాషా, నరసింహశర్మ, కింగరి జగన్నాథరావు, సత్యనారాయణ మూర్తి, శ్రీమతి యశోద.

సభాంతమున విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు శ్రీ కింగరి జగన్నాథరావు కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత అల్పాహార విందు కూడా జరిగింది

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్

టెండర్ నోటీసు

హైదరాబాద్ గన్‌ఫౌండ్రీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ భవనం అవరణలో సుమారు రు. 45 వేలు ఖర్చుతో ఒక భవన నిర్మాణానికిగాను రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి టెండర్లు ఆహ్వానింపబడుచున్నవి. దీనికు సంబంధించిన పనిని చేపట్టదలచిన వారికి టెండర్లు 1966 ఏప్రిల్ 12 వ తేదీ సాయంత్రం 3 గంటల లోగా అందాలి. ఆదేరోజు 3-30 లకు టెండర్లు విప్పబడును.

2. హైదరాబాద్ గన్‌ఫౌండ్రీలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ హెడ్డాఫీసు, రెడ్ హిల్స్- స్టేషనరీలాభ అవరణలో పెద్దరు టెండర్లు, ప్లానులు మూపరింటెండెంటు వద్ద లభిస్తాయి రు. 5 చెల్లించి బ్యాంక్ నుండి వేళల్లో పొందవచ్చును.

3. టెండర్‌తోపాటు రు 500 ధరావతు మొత్తం బ్యాంకులో డిపాజిట్ చేయవలెను.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్
హెడ్డాఫీసు, గన్‌ఫౌండ్రీ,
హైదరాబాద్-(ఎ. పి.)
తేదీ- 4 ఏప్రిల్ 1966

(ఆర్. జైవంతరావు)
చీఫ్ ఎకౌంటెంట్

కార్యదర్శి కార్యాలయం

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేదీ: 4-4-1966

వాయిదాపడిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశము 8-4-66 శుక్రవారం, సా॥ 3-00 గంటలకు దారుషఫాహాలులో సమావేశమై ఈ దిగువ అంశములు చర్చించబడును.

ఎజెండా నెం. 10 తేది. 19-11-1965 లోని 68 నుండి 86 అంశములు
ఎజెండా నెం. 11 తేది 26-11-65 లోని 66 అంశములు.

కార్యదర్శి

8-4-66 శుక్రవారం ఉ॥ 11-00 గంటలకు గొప్ప విడుదల

మధురమైన సంగీతజాణలు, రసవత్తర ప్రణయసన్నివేశాలు, మనోజ్ఞమైన నృత్యములతో మిమ్ముల తన్మయులజేయు చిత్రం

వీనస్ పిక్చర్స్ (మద్రాసు)

సూరజ్

(టెక్నికలర్)

నా॥ వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జానీవాకర్, జాగిర్దార్, లలితాపవార్, నేవిడ్, ఆగ.

నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి — దర్శకత్వం: టి. ప్రకాశరావు — సంగీతం: శంకర్-జైకిషన్

జమ్‌బుద్ మహల్ (వర్ కండిషన్డు), హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ప్రతిరోజూ 4 ఆటలు: 11-00, 3-30, 6-00, 9-30

మినర్వాలో మాత్రమే ఆటల వేళలలో అడ్వాన్సుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి

సికింద్రాబాద్ లైవ్స్ క్లబ్ సర్వీసుల సహాయార్థం "సూరజ్" చాయాత్మపు ప్రదర్శనం సమర్పించబడుచున్నది. జమ్‌బుద్ మహల్‌లో 7-4-66 గురువారం రాత్రి 9-30 గంటలకు. రేట్లు. రు. 7/- 5/- 3/-

మరియు అశోక్—నిజామాబాద్ శ్రీనివాస్—హన్మకొండ

అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, 148, లాష్కర్ బజార్, సికింద్రాబాద్ రిలీజ్